హైదరాబాదు ఎడిషన్ 304880.

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
విడిపత్రిక – 0–25 పైసలు

	ఎటింగు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు –	రు. 88–00	95–20
ఆరు మాసములకు –	రు. 44–00	47–60
3 మాసములకు –	రు. 22–50	24–30
1 మాసమునకు –	రు. 7–50	—

ఉదయం *
హైదరాబాదు
మంగళవారం
13-4-1976

THE ANDHRA PATRIKA
Regd.H/HD-231

సంపుటం : 63
సంచిక : 11
పుటలు : 4
వెల : 25 పైసలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	న్యూస్ ఎటింగు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
సంవత్సర చందా	31–20	33–80
అర్ధ సంవత్సర చందా	15–60	16–90
మూడు మాసములకు	7–80	8–45

మేనేజరు, ఆంధ్రపత్రిక

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ప్రధాని పాదయాత్రలు

బెంగుళూర్, ఏప్రిల్ 12: భూదానోద్యమ రజతోత్సవాల సందర్భంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, బెంగుళూర్‌లోను, ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి న్యూఢిల్లీలోను, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తమ రేబరిల్లి నియోజకవర్గంలోని శివఫర్ ప్రాంతంలోనూ పాదయాత్రలను ప్రారంభించారు.

రాష్ట్రపతి అహ్మద్ యిక్కడ భూదానోద్యమ రజతోత్సవాలను ప్రారంభిస్తూ భూసంస్కరణలను ఒక సంవత్సరంలోగా అమలు జరపటం ద్వారా దేశంలో ప్రశాంత ఆర్థిక విప్లవాన్ని తీసుకు రావలసిందిగా ఉద్బోధించారు.

రాష్ట్రపతి యీ ఉదయం యిక్కడికి సమీపాన 10 కిలోమీటర్ల దూరంలో వున్న మంకదకట్టె గ్రామంలో 'పాదయాత్ర' వారోత్సవాలను ప్రారంభించారు.

శాసనసభ్యులు తమ తమ నియోజక వర్గాలలోని గ్రామాలను కనీసం వారానికి ఒక సారి దర్శించి భూసంస్కరణలను అమలు జరపటంలో సాధించవలసియున్న పురోభివృద్ధిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండవలసినదిగా సలహా యిచ్చారు.

పాదయాత్ర అంటే ఒక గ్రామం నుంచి యింకొక గ్రామానికి నడిచిపోతూ ప్రజల పరిస్థితిని పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించటమేనని రాష్ట్రపతి వివరించారు. "నేను ప్రజలసేవకుణ్ణి అని చూపించడానికి యిక్కడికి వచ్చాను" అని శ్రీ అహ్మద్ అన్నారు.

రాష్ట్రపతి తరువాత, ఒక పాదయాత్ర బృందానికి నాయకత్వం వహించి సంకదకట్టె గ్రామంనుంచి రెండు కిలోమీటర్ల దూరంలోవున్న బయత్ర హళ్లి గ్రామానికి నడచి వెళ్లారు. సంకద కట్టె, బయత్ర హళ్లి, హిరేహళ్లి గ్రామాలవద్ద పెద్ద వార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రపతి బృందం పాదయాత్ర వెడలిన మార్గం స్వాగతపు ఆర్చీలతో మనోహరంగా అలంకరించబడింది. దారిపొడువున వివిధ రంగాలకు చెందిన వందలాది ప్రజలు యీ పాదయాత్రలో చేరారు. పాదయాత్ర బృందం వెనుక మోటారు శకటాలు సాగిపోయాయి.

రాష్ట్రపతి తన ప్రసంగాలలో మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రస్తావించారు. ఇతర అన్ని స్వాతంత్ర్యాలకంటె ఆర్థిక స్వాతంత్ర్యమే ముఖ్యమైనదని జాతిపిత ఎప్పుడు భావిస్తూ వచ్చారన్నారు.

తనకు తాము సహాయపడే వారికే భగవంతుడు గూడా సహాయం చేస్తాడని చెపుతూ అందుకు దృష్టాంతరంగా ఖురాన్ సూక్తులను ఉదహరించారు.

ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జత్తి నేడు న్యూఢిల్లీలో రాజఘాట్ నుంచి సుకర్‌పూర్ గ్రామానికి పాదయాత్రను ప్రారంభించారు.

గ్రామాల అభివృద్ధి కృషిలో గ్రామీణ ప్రజను కలుసుకు రావలసిన అవసరాన్ని గురించి ఉపరాష్ట్రపతి కొక్కి చెప్పారు.

(7 వ కాలం చూడుడు)



రాష్ట్ర హరిజన మహాసభల సందర్భంలో ఆదివారంనాడు చార్మినార్ వద్దనుంచి సంజీవయ్యనగర్‌కు జరిగిన బ్రహ్మాండమైన వూరేగింపు దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, హరిజన సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వున్న జీపు వూరేగింపు అగ్రభాగాన నడిచింది.

హరిజనులకు

భూములు, ఇళ్లస్థలాల కేటాయింపుపై సర్వే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

సంజీవయ్యనగర్ (హైదరాబాద్), ఏప్రిల్ 12 : హరిజనులకు యిచ్చిన భూములు, నివేశన స్థలాలు, వారిలో ఎంతమందికి స్వాధీనం అయినదనే విషయం పరిశీలనకు ప్రభుత్వం సర్వే జరిపించాలని, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్ జీవన్‌రామ్ నే డిక్కడ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ హరిజన మహాసభల ముగింపు సందర్భంగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగిస్తూ, హరిజనులకు యివ్వబడిన వ్యవసాయ భూములు, నివేశన స్థలాలు వారికి స్వాధీనం కాలేదని ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంలో సర్వే జరిపితే విమర్శలకు ఆస్కారం వుండదని ఆయన పేర్కొన్నారు.

ముగింపు సభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, హరిజనుల సమస్య అస్పృశ్యత కాదని, దారిద్ర్యమని అన్నారు. దేశంలో హరిజనులు అధిక సంఖ్యలో వున్నందున వారి సమస్యలు దేశానికి సమస్య అని శ్రీ రామ్ తెల్పారు.

నవ సమాజ నిర్మాణానికి అగ్ర వర్ణాల వారు, దళిత జాతులు సమష్టిగా కృషి చేయాలని శ్రీ రామ్ వక్కాణించారు. హరిజనులలో తాము అల్పులమనే భావన పోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హరిజనాభ్యుదయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషిని శ్రీ రామ్ ప్రశంసించారు. ప్రథమంగా రాష్ట్ర స్థాయిలో హరిజన మహాసభ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి కృషిని శ్రీ రామ్ ప్రస్తుతించారు.

హరిజనులందరికీ ఉపాధి కల్పించగల స్థోమత ప్రభుత్వాలకు వుండదు కాబట్టి వారికి స్వయం ఉపాధి పథకాలు రూపొందించి, ప్రోత్సహించాలని కేంద్రమంత్రి అన్నారు.

హరిజనులలో ఆత్మ విశ్వాసం, ఆత్మాభిమానం బలపడాలని, హరిజనులపై అత్యాచారాలు జరిగినప్పుడు దళిత వర్గాలవారందరూ, వాటిని సవాలుగా తీసుకొని ప్రతిఘటించాలని శ్రీ రామ్ సూచించారు.

ఉద్యోగాలకు, పదవులకు అవకాశం వచ్చినప్పుడు, హరిజనులు తమ దక్షతను నిరూపించుకోవాలని ఆయన కోరారు.

హరిజన విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హరిజనులపై అత్యాచారాలు జరిగినప్పుడు, వెంటనే ప్రభుత్వ దృష్టికి తెచ్చి తగు సహాయం పొందాలి ఆయన చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం హరిజనులకు ఉచిత న్యాయవాద సలహాను అందజేయగలదని ఆయన అన్నారు.

మహాసభలో హరిజన ప్రముఖులకు, కవులకు, కళాకారులకు, క్రీడాకారులకు సన్మానం చేయడంవల్ల మంచి పని జరిగిందని, వారిలో ప్రతిభ గుర్తించడంవల్ల వారిలో ప్రోత్సాహం ఏర్పడుతుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

అస్పృశ్యత హరిజనుల సమస్య కాదని, అది దేశ సమస్య అని శ్రీ రామ్ పేర్కొంటూ, మతం మారినంతమాత్రాన, అస్పృశ్యతపోదని అన్నారు. అస్పృశ్యత వున్నంతవరకు హైందవ సమాజం కలుషితంగానే వుంటుందని, సమాజ వికాసం సాధ్యంకాదని ఆయన హెచ్చరించారు.

హరిజనవాడలు గ్రామాలకు దూరంగా వుండడంవల్లనే వారు సమాజంలో కలిసి మెలిసి తిరగలేక పోతున్నారనే భావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

హరిజనులు, ఆర్థికంగా విద్య విషయ

(1 వ కాలం చూడుడు)

బలహీనవర్గాల సమస్యలపట్ల అధికారుల వైఖరిపై విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12: హరిజన గిరిజనులు, ఇతర బలహీనవర్గాలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దడం విషయంలో ప్రభుత్వాధికారులు అనుసరిస్తున్న వైఖరిని అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రధాన వార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ నేడు ఇక్కడ హరిజన మహాసభల గోష్ఠి ముగింపు సమావేశంలో నిశితంగా విమర్శించారు.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కోదాటి రాజమల్లు అధ్యక్షత వహించారు.

"అధికారులనబడే వర్గానికి హృదయం వున్నట్లు కనిపించదు. హరిజనులకు జరుగుతున్న అన్యాయాలను సానుభూతితో వారు చూడరు" అని ఆమె విచారం వెలిబుచ్చుతూ, అవసరమైతే ప్రభుత్వ సొమ్ము నిధిధనమను కొంతమేరకు అధిగమించి యినాసరే అధికారులు ఈ పీడిత వర్గాలకు న్యాయం చేకూర్చాలన్నారు. ఉద్యోగాలను గూర్చి ఆమె ప్రధానంగా ప్రస్తావించారు. "ఏ హరిజన ఉద్యోగో అయితే చిన్న తప్పుచేసినాసరే అధికారులు దానిని సానుభూతంగా చిత్రిస్తారు. ఆ ఉద్యోగుల రహస్య నివేదికల్లో చిత్తం వచ్చినట్లు వ్రాసేస్తారు. అందు ఫలితంగా న్యాయంగా రావలసిన ప్రమోషన్లు రావు, ఇతర సౌకర్యాలు దెబ్బతింటాయి." అని పేర్కొంటూ, ఈ విధాన సజబయినది గాదని శ్రీమతి చంద్రశేఖర్ హెచ్చరించారు.

ఈ బలహీన వర్గాల సమస్యగా, ఏకాభిప్రాయంలో, ఒక త్రాటిపై నిలిచి, పోరాడ గలిగితేనేగాని సామాజిక న్యాయం వారికి జరుగదని ఆమె గట్టిగా అభిప్రాయపడ్డారు. నినాదాలు, విజ్ఞాపనలు చేస్తూ, కేవలం ప్రభుత్వంవైపు ఎదురుచూచి లాభంలేదనీ, హరిజన నాయకులంతా ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయించే ప్రధాన బాధ్యత వుందనీ ఆమె అన్నారు.

హరిజన సంక్షేమ కార్యక్రమాలకై కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులకే ఖర్చును పరిమితం చేసే కొన్ని రాష్ట్రాల వైఖరిని ఆమె నిరసించారు. ఇతర నిధులనుంచి కూడా ఉదారంగా పథకాల అమలు జరగాలని ఆమె కోరారు.

ప్రధానమంత్రి 20 సూత్రాల పథకాన్ని ఆమె ప్రస్తావిస్తూ, భూసంస్కరణం అమలులో, అనేక మంది భూస్వాములున్నోళ్లే తప్పుడు మార్గాలను అనుసరించి, ఆశించిన భూమి మిగలకుండా ప్రభుత్వాన్ని వంచిస్తున్నారని శ్రీమతి చంద్రశేఖర్ దుయ్యబట్టారు. వ్యవసాయకూలీలకు కనీసంగా ఇవ్వవలసిన వేతనాలు చెల్లించడంలేదని ఆమె ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. అదేవిధంగా, వెట్టి, దాసీల నిర్మూలనకై నిపుణ సంఘాల్లో, ఈ సమస్యపై ఆసక్తి, చిత్తశుద్ధిగల ప్రతినిధులను నియమించాలని ఆమె కోరారు.

మంత్రి శ్రీ రాజమల్లు తమ అధ్యక్షోపన్యాసంలో, సమాజానికి రాచపుండు వంటి కుల వ్యవస్థ నుంచి విముక్తి లేనంతకాలం దేశానికి పురోగతిలేదనీ, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగాలనీ, హరిజనులు తమ ముందు వున్న లక్ష్యాలను కలిసికట్టుగా ఎదుర్కొనాలనీ చెప్పారు.

అంతకు ముందు, వివిధ అంశాలపై చర్చ జరిగింది. నిన్న చేసిన సిఫార్సులను కొన్ని సవరణలతో సమావేశం ఆమోదించింది. సంఘ సంస్కరణలకు సంబంధించి వైద్య శాఖామంత్రి శ్రీ రాజమల్లు, ఉద్యోగుల విషయంపై ఆర్థికశాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, గృహనిర్మాణ గూర్చి మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్, వ్యవసాయేతర ఆర్థిక కార్యక్రమాన్ని గూర్చి పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి, వ్యవసాయరంగానికి సహాయంపై మత్స్యశాఖ మంత్రి శ్రీ డి. మునిస్వామి, భూ సంస్కరణలకు సంబంధించి అధికార భాషా సంఘం, అధ్యక్షుడు శ్రీ నాలాల గోపాల కృష్ణయ్య గ్రామీణ బుణభారం, వెట్టి చాకిరీ మొదలగు విషయాలపై కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య విద్యను గూర్చి విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు, సంఘ సమైక్యతపై శ్రీ జి. యస్. రెడ్డి, మహిళలు, శిశు సంక్షేమంపై మంత్రి శ్రీమతి యం. లక్ష్మీదేవి ఆయా బృందాల సిఫార్సులు చదివారు.

తరువాత తూర్పుగోదావరి జిల్లా, బల్లిపాడు గ్రామానికి చెందిన ఏడేళ్ల హరిజన బాలుడు శ్రీ చి. రాజాబాబు హరిజనోద్ధరణను గూర్చి ఏమాత్రం తడుముకొనకుండా, ఏ వ్రాత ప్రతి సహాయం లేకుండా అందు నిముషాలు చేసిన ఉపన్యాసం మహాసభల ప్రతినిధులను ఆశ్చర్య చకితులను చేసింది. హరిజనులలో సంఘటిత శక్తి అవసరమని ఆ బాలుడు చేసిన విజ్ఞప్తిని సంభ్రమంతో ప్రతినిధులు కరతాళధ్వనులు చేశారు.

ఫిలిప్పీన్ విమానం మళ్లింపు దారుల లిబియా ప్రయాణం

బాంకాక్, ఏప్రిల్ 12: ఫిలిప్పీన్స్ నుంచి విమానాన్ని మళ్లించుకుని వచ్చిన ముగ్గురు మళ్లింపుదారులు నేడిక్కడి నుంచి మరో విమానంలో మధ్యప్రాచ్యంవైపు బయలుదేరారు.

ఇక్కడి అధికారులు వారు లొంగిపోయేట్లు చేయడానికి ప్రయత్నించారు గానీ ఆ ప్రయత్నాలు సాగలేదు.

మళ్లింపుదారులు ఫెంట తీసుకువెళ్లిన నలుగురు బందీలో ఫిలిప్పీన్స్ ఏర్‌లైన్స్ ఉపాధ్యక్షుడు రాఫీల్ ఇగోలా, పైట విమానం పైలెట్ అర్నుల్ల్ సాంటోస్ వున్నారు.

మళ్లింపుదారులు బెంఘాజీ, లిబియా వెడతామని, అక్కడ తమకు ఆశ్రయం దొరుకుతుందని చెపుతున్నారు. ఇంతకు ముందే ఫిలిప్పీన్స్ ప్రభుత్వంవారు కోటినట్టు 3 లక్షల డాలర్లు చెల్లించింది. ఆ తరువాత గురువారం నాడు 70 మంది ప్రయాణీకులను విడిచిపెట్టి 12 మందిని అట్టిపెట్టుకున్నారు.

కరాచీలో

చిన్న విమానానికి బదులుగా ఫిలిప్పీన్స్ ఏర్‌లైన్సు సంస్థ మళ్లింపుదారుల కందజేసిన డి. సి. 8 విమానం కరాచీలో దిగింది. 13 నేల గ్యాసన్ల ఇంధనం పోసుకున్న తరువాత కరాచీనుండి విమానం మధ్యప్రాచ్యానికి బయలుదేరింది.

ఈ విమానాన్ని దిగనివ్వటానికి అనుమతిని మొదట పాకిస్తాన్ నిరాకరించింది. విమానానికి పెట్రోలు అయి పోతున్నదని, పైలట్ తెలియ చేయడంతో కరాచీ విమానాశ్రయంలో దిగేందుకు అనుమతించింది.

మళ్లింపుదారులు చిన్న విమానంలో చేరి బాంబులు, ఒక సూట్ కేసుబిందా ప్రేలుడు పదార్థాలూ విడిచిపెట్టారని అధికారులు చెపారు.

అస్పృశ్యత పాటిస్తే ఏడేళ్లు జైలు. 7 వేలు జరిమానా: హరిజన సదస్సు సిఫార్సులు

హైదరాబాదు, ఏప్రిల్ 13 : అస్పృశ్యతా నివారణ చట్టం క్రింద నేరంచేసే వారికి ఏడేండ్ల కైదుశిక్ష, రు. 7వేల జరిమానా విధించాలని, మూడు రోజులపాటు జరిగి నిన్న ఇక్కడ ముగిసిన హరిజన మహాసభలు, సదస్సు సిఫార్సుచేశాయి. ఈచట్టాన్ని మరింత సమర్థంగా అమలు జరిపేందుకు ఇంకా ఎన్నో ముఖ్యమైన సిఫార్సులుచేశాయి.

ఒక డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ నాయకత్వంలో జిల్లా, తాలూకా, స్థాయిలో ఈ చట్టం అమలుకు ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఈ సదస్సు మరో సిఫార్సు చేసింది. చట్టం క్రింది నేరాలను విచారించే అధికారాన్ని పోలీసులకు అప్పగించాలన్నది.

చట్టం క్రింద మూడుసార్లు, అంతకు మించి నేరం చేసినట్లు కోర్టులు గుర్తించిన వానిని శాశ్వతంగా గ్రామంనుంచి బహిష్కరించాలని కోరారు.

పోటీ పరీక్షలలో పాల్గొనే హరిజన విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు, హరిజనుల సమస్యలు పరిశీలించి, వారి అభ్యున్నతికి సమగ్ర ప్రణాళికలు రూపొందించేందుకు స్వపరిపాలనాధికారం గల హరిజన పరిశోధనా, శిక్షణ సంస్థ ఒకదానిని ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. హరిజన సంక్షేమ కార్యకలాపాల అమలును ఎప్పటికప్పుడు ఈ సంస్థకు తెలియ చేస్తూ, అప్పుడప్పుడు వాటి ఫలితాలను ఈ సంస్థ పరిశీలించేందుకు వీలు కల్పించాలని కూడా కోరారు.

పోటీ పరీక్షలలో నెగ్గిన హరిజన అభ్యర్థులను, షెడ్యూల్డు కులాల వారికి కేటాయించిన ఉద్యోగాలకు చేర్చాలని షెడ్యూల్డు కులాల బాలురను, సవర్ల హిందువులలో కలిసి ఒకే హాస్టలులో ఉంచడం ద్వారా సాంఘిక సమైక్యతా సాధనకుదోహదం కలిగించాలని కూడా ఈ సదస్సు సిఫార్సు చేసింది. షెడ్యూలు కులాల అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను, మతం మారినవారికి వారికి లభించకుండా చేయరాదన్నది.

ప్రత్యేక సంచినీటి బావులు, కాలనీల నిర్మాణాన్ని ఏరు వ్యతిరేకించారు. నేర్పాటు దోరణులను తొలగించడం ద్వారానే సమైక్యత సాధ్యం కాగలదని సదస్సు భావించింది.

షెడ్యూలు కులాల పారి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల గురించి రాక్షి చెప్పడం జరిగింది. సాంఘిక సమైక్యతా కార్యక్రమాలలో పాటు, ఈ కులాల వారు తమ కాళ్లపై నిలవ సాధ్యమైనంత మంచి పోలీసు అధికారులను పంపివేస్తానంటూ హెచ్చరించాడు. శామ్యూల్ కుడిచేతివేళ్లు, కడుపులో ఎడమ వైపున కత్తితో పొడిచాడు. శామ్యూల్ క్రింద పడిపోయాడు. అప్పుడు మరోపోలీసు బృందం హెచ్చరించాడు. నిందితుడు పారిపోయాడు. ఆ పోలీసు రక్షించేందుకు, బాబు, ఇన్‌స్పెక్టరు సమీపాన రివాల్వర్‌లో కాల్పులు జరిపాడు. ఇన్‌స్పెక్టరు ఎదితరులు గన్నేరు బాబుకోసం పరుగెడ్డారు. రివాల్వర్ కాల్పులలో ఎవరూ గాయపడలేదు.

బాబుకోసం ఒక పాల్యపేటలో నిర్వహించిన విడుదలయ్యాడు.

ఇన్‌స్పెక్టరు, పోలీసు ఆస్పత్రిలో చేరి కుంటున్నారు.

మరో వర్ణాంతర వివాహం

హైదరాబాద్, ఏప్రిల్ 12 : ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర హరిజన మహాసభలలో నేడు ఆఖరు రోజున మరో వర్ణాంతర వివాహం జరిగింది. వైశ్య కులానికి చెందిన వరుడు శ్రీ కె. కృష్ణ మోహన్, తూర్పు కాపు కులానికి చెందిన ఎదువు సుబ్బాయమ్మను వివాహం చేసుకున్నారు.

ఎస్. ఐ., పోలీసులకు కత్తిపోట్లు, తుటాగాయాలు: దొంగ ఆగడం

హైదరాబాద్, ఏప్రిల్ 13 : ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో జరిగిన దోపిడీలు, దొంగతనాలలో ప్రమేయం వున్న స్మగ్లర్ల పురం దొంగను పట్టుకోవడానికి వెళ్లిన ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు కత్తిపోట్లకు గురయి క్రింద పడిపోయారు. మరో ఎ. ఎస్. ఐ, కానిస్టేబుల్ పిస్తోల్ కాల్పులకు గురై గాయపడ్డారు.

దొంగమాత్రం తప్పించుకొని పారిపోయాడు.

ఈ నెల 10న రెండు పోలీసుబృందాలు గుంటూరు జిల్లా, స్మగ్లర్లపురం వెళ్లాయి. పట్టుకోవడానికి నేరస్థుల ఇళ్లను పోలీసులు చుట్టుముట్టారు. ఇళ్లు వదలకేసూస్తూండగా చాట ప్రసాద్ అనే నిందితుడు ఒకటో ఒక ఇంటినుండి బయటకు వచ్చి పోలీసులకుయాన్ని దేహించాడు. పట్టుకు వచ్చిన వెంకటాపురం సర్కిల్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శామ్యూల్ దొంగను రెండుసార్లు అడుగుతూండాడు. అప్పుడు తాను పట్టుబడే కుంటుపాటు సాధ్యమైనంత మంచి పోలీసు అధికారులు

భార్యను హత్యచేసిన భర్త

చిత్తూరు, ఏప్రిల్ 12 : నారంగోజల క్రితం దొంగలు ఎత్తుకుపోయిన నగల గురించి భార్యాభర్తలమధ్య వచ్చిన కీచులాట చినికి చినికి గాలివానై దారుణాత్యాకు దారి తీసింది. టి. సుబ్రమణ్యరెడ్డి అనే 25 ఏళ్ల యువకుడు భార్య చిట్టెమ్మను ఈ చిన్న తగాదా కారణంగా 10 వ తేదీ రాత్రి కిరాతకంగా హత్యచేశాడు. చిట్టెమ్మ వయస్సు 20 ఏళ్లు.

ఆ తరువాత నిందితుడు తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్‌లో లొంగిపోయి నేరాన్ని ఒప్పుకున్నాడు.

భారత్ 2 వికెట్లకు 197 పరుగులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో వెస్టిండీస్—భారత్ మధ్య జరుగుతున్న 3 వ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో నిన్న ఆఖరు రోజున లంచ్ సేపటి వరకు జట్టు రెండు ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 197 పరుగులు తీసింది.

ఎండకు పిచ్చెత్తిన గాడిద గత్తర

రాయదుర్గం, ఏప్రిల్ 12: విపరీతపు ఎండవేడికి పిచ్చెక్కిన గాడిద ఒక కుక్కను, మరొక బాలికను కరిచింది.

స్థానిక గ్రంథాలయం ఆవరణలో నిట్ట మధ్యాహ్నంవేళ గడ్డి మేస్తున్న ఒక గాడిదకుఉన్నట్టుండి పిచ్చెక్కింది. పిచ్చిపిచ్చిగా పరుగులెడుతూ ఒక కుక్కను కరిచింది. ఆ కుక్క కుయ్యో మంటూ పరుగుతీసింది.

గాడిద అంతతో ఆగక ఒక బాలిక కాలిని నోటితో అందిపుచ్చుకుని ఎగిరి పడింది. ఎంత సేపటికీ గాడిద ఆ బాలిక కాలిని విడని పెట్టకపోయేసరికి జనం మూగారు. ఇద్దరు ముగ్గురు ప్రయత్నించినా అదిబాలికకాలనువిడని పెట్టలేదు. చివరికి 50 మంది దృఢకాయులు గాడిదన చుట్టుముట్టి పట్టుకోవలసి వచ్చింది. అయినా అది బాలికను విడవలేదు. అంతా కలిసి గాడిదను చంపేశారు. చచ్చిపోయిన గాడిద నోటిని కర్రతో వెడల్పు చేస్తేగాని బాలిక కాలు బయటికి రాలేదు.

బాలిక ప్రమాదం తప్పి కోలుకొంటున్నది. (స్వ.వి.)

రు. 2 కోట్ల గ్రామీణ విద్యుత్ పథకాలకు కేంద్రం ఆమోదం

(2 వ కాలం తరువాయి)

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12: మన రాష్ట్రములో రెండుకోట్ల రూ.ల నిలువచేసే గ్రామీణ విద్యుత్ పథకాలకు కేంద్ర గ్రామీణ విద్యుద్మండలి ఆమోదం తెలపినదని విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ జి. రాజారాం ఇవాళ తెలిపారు.

ఆమోదం తెలిపిన వాటిలో పశ్చిమ గోదావరిజిల్లాలో నర్సాపురం తాలూకా, నల్లగొండ జిల్లాలో రామన్నపేట తాలూకా, మహబూబ్‌నగర్‌జిల్లాలో నాగర్‌కర్నూలు, కొల్లాపురం తాలూకాలు, నిజామాబాద్ జిల్లాలో ఎల్లారెడ్డి తాలూకా, గుంటూరు జిల్లాలో గురజాల తాలూకా, తూర్పుగోదావరి జిల్లాలో ఒక తాలూకా ఉన్నవని ఆయన చెప్పారు.

ఈ నెలాఖరులో జరిగే మండలి సమావేశంలో హైదరాబాద్‌జిల్లాలోని తాండూరు తాలూకా, కృష్ణాజిల్లాలోని కైకలూరు తాలూకా పథకాలు మంజూరు చేయమని ఈ మధ్యన తాము ఢిల్లీ వెళ్లినప్పుడు మండలి అధ్యక్షులు శ్రీ బుద్రా వెంకటప్పయ్యగారిని కోరామనీ, వారు ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తున్నారనీ ఆయన అన్నారు.

హౌరా-మద్రాసు జనతా టాక్సీ ఢీకొనగా ఇద్దరి మృతి

నిజయవాడ, ఏప్రిల్ 12 : ఇవటికి దక్షిణంగా 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుగ్గిరాల సమీపంలో ఈ రోజు ఉదయం మనిషి కాపలాలేని లెవల్ క్రాసింగ్ వద్ద నెంబరు 37—హావుర— మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ ఒక టాక్సిని గుద్దుకోవడంలో టాక్సీలో ఉన్న ఇద్దరువ్యక్తులూ మరణించారు. వారు, డ్రైవరు, క్లీనరు.

గాయపడ్డ డ్రైవరును ఇవటి, రైల్వే ఆస్పత్రిలో చేర్చగా కొద్దిసేపట్లో అతను మరణించాడు. క్లీనరును ఆస్పత్రికి తీసుకువెళ్తూ ఉండగా మరణించాడు.

నిజయవాడ డివిజినల్ సూపరింటెండెంటు శ్రీ ఎం. ఏ. తెరియన్ మరణించిన వ్యక్తుల ఒక్కొక్కరికి రు. 500 చొప్పున వారి దగ్గర బంధువులకు ఇస్తున్నట్లు ప్రకటించారు.

ఈ ప్రమాదం ఫలితంగా రైలు రెండు నిమిషాలపాటు ఆగిపోయింది. టాక్సీ బాగా కొక్కుకు పోయి నామరూపాలు లేకుండా పోయింది.

ఎడ్లబండ్లను బస్సు ఢీకొని ఇద్దరిమృతి

హైదరాబాద్, ఏప్రిల్ 13 : ఈనెల 8వ తేదీన హైదరాబాద్‌నుండి జీడిమెట్ల వైపు వెడుతున్న ఒక ఖాళీ టూరిస్టుబస్సు, ముందు పోతున్న మూడు రెండెడ్ల బండ్లను గుద్దివేసింది. ఫలితంగా పానుమయ్య అనే ఒక బండి మనిషి, ఒక బండిలో కూర్చున్న కె. రాములు అనే, వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. బండిలోని నుంచి యిద్దరు గాయపడ్డారు. ఎడ్లలు గాయపడినవి. బండ్లు దెబ్బతిన్నవి. బస్సుకు అక్కడికక్కడే డ్రయివరు సహాయి అయ్యాడు.

హైదరాబాదు, ఏప్రిల్ 13:—
జంటనగరాల వాతావరణం నిన్న ఈవిధంగా వుంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత	39	సెం.
కనిష్ఠ ,,	26	సెం.
గాలిలో తేమ	27	శాతం.

గంటల పంచాంగం

శ్రీ నలనామ సం. చైత్ర శుద్ధ చతుర్దశి
1976 ఏప్రిల్ 13 మంగళవారం
శుద్ధ చతుర్థ: రా 9—07, ఉత్తర వల్లు ఉ 8—00, హస్త తె. 5—03, వర్జ్యం సా. 3—22 ల 4—46 కు.
1976 ఏప్రిల్ 14 బుధవారం
శుద్ధ పూర్ణిమ సా. 5—19, చిత్రా రా. 2—03. వర్జ్యం సా. 12—03 ల 1—27 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఓరు లేయవి యొవరించిన
నరవరి యుత్రయము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము నరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ నలనామ సం. చైత్ర శుద్ధ చతుర్దశి
మంగళవారం

రాష్ట్రపతి ఉద్బోధనలు

బెంగుళూరు నగరానికి దగ్గిరలోనే ఉన్న సుంకదకట్టె గ్రామం నుంచి అక్కడికి రెండు కిలోమీటరుల పయిన దూరంలో ఉన్న బయ్యదపల్లి గ్రామానికి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహమ్మద్ నడిచివెళ్లి అక్కడ 'పాదయాత్ర నారా''నికి ప్రారంభోత్సవం చేశారు. కొన్ని వందలమంది జనం రాష్ట్రపతి పాదయాత్రలో పాలగొనగా వారి వెనుక మోటారువాహనాల వరుస వచ్చినట్లు వార్తలు తెలుపుతున్నాయి. పాదయాత్ర భూదానోద్యమంయొక్క రజతోత్సవాల సందర్భంలో జరిగింది. భూ సంస్కరణలు ఒక సంవత్సరంలో అమలు అయ్యేట్లు చూడమని రాష్ట్రపతి ప్రజలకి విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా దేశంలో చడీచప్పుడు లేకుండా విప్లవాన్ని తీసుకురావాలని ఆయన అన్నారు. తమ పాదయాత్రలో శ్రీ అహమ్మద్ ప్రసంగాలు చేశారు. వాటిలో ఆయన మహాత్మాగాంధి నాయకత్వంక్రింద దేశం నడిపిన స్వాతంత్ర్యోద్యమాన్ని గురించి వివరించి చెబుతూ మహాత్ముడు అన్ని స్వాతంత్ర్యాల కన్నా ఆర్థిక స్వాతంత్ర్యమే ముఖ్యమని గుర్తించారన్నారు. దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడం కోసమే గాంధిగారు రాజకీయంగా స్వరాజ్యాన్ని సాధించారని శ్రీ అహమ్మద్ అన్నారు. రాష్ట్రపతి బిటిషు వారి భూసంస్కరణలని గురించి మాట్లాడటం గమనించతగిన విషయం. ఇని ప్రజల ముద్దత్తులేక విజయవంతం కాలేదని ఆయన అన్నారు. శాసనాలు మాత్రం చాలవని రాష్ట్రపతి తమ శ్రోతలకి గుర్తుచేశారు. ప్రజల మద్దత్తు కావాలని ఆయన వారికి చెప్పారు. గ్రామసభలు, పంచాయతీలు అదనంగా భూములు కలవారి జాబితాలని తయారుచేసి ముఖ్యమంత్రికి పంపించాలని శ్రీ అహమ్మద్ సూచించారు. అక్రమంగా వివరూ అదనపు భూములని ఉంచుకొనకుండా చూడటానికి ఈ పద్ధతికూడా తోడ్పడవచ్చు. ఆచార్య వినోబాభావే ప్రారంభించిన "భూదాన్" ఉద్యమంకింద ఇప్పటికే కొంత భూమి సంపిణీ అయి ఉండాలి ప్రస్తుతం శ్రీ భావే ఉద్యమం గురించి అంతగా వినబడటంలేదు రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్‌అలీ అహమ్మద్ ఈ కొరతని కొంతవరకు తీర్చటానికి ప్రయత్నిస్తున్నారు. తమ ప్రసంగం ఒకదానిలో ఆయన ఖురాన్‌ని ఉదాహరిస్తూ, తమకి తాము సహాయం చేసుకున్నవారికే దేవుడు సహాయం చేస్తాడని అన్నారు.

హరిజన భూములు అన్యాక్రాంతంకాకుండా చేసేశాసనం

హైదరాబాదు, ఏప్రిల్ 12: హరిజనులకు ఇతర బలహీనవర్గాలవారికి కేటాయించబడిన భూములు అన్యాక్రాంతాన్ని నిషేధించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక శాసనాన్ని చేయనున్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ విషయాన్ని నిన్నరాత్రి రాష్ట్ర హరిజన మహాసభలో వెల్లడించారు.

బలహీనవర్గాలకు కేటాయించిన భూములు ఇతరుల హస్తగతం కాకుండా చూడటానికి గానూ ప్రస్తుతం గిరిజనుల భూములపై గల నిషేధాన్ని హరిజనులకు, ఇతర బలహీన వర్గాలవారికి కేటాయించబడిన భూములకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

హరిజనులకు భూమిని సాగుచేసుకునే శక్తి లేనందువల్ల వారికి కేటాయించబడిన భూములలో సగం మాత్రమే వారి ఆధీనంలో వున్నదనీ మిగతా భూస్వాములు దాన్ని తమ అదుపులో ఉంచుకున్నారని దేశీయాంగమంత్రి ఈ సభలో ప్రసంగిస్తూ అన్నారు. కేంద్రమంత్రి అన్న మాటల గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి పై విషయాన్ని వెల్లడి చేశారు.

ఈ శాసనాన్ని తీసుకురావడమేగాక హరిజనులు పేర్కొనే కోరికలని ఆర్థిక సహాయాన్ని గూడా ప్రభుత్వం అందజేస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేసినప్పుడు సభలో పాల్గొన్న ప్రతినిధులంతా హర్షధ్వానాలు చేశారు.

పట్టణాల అభివృద్ధికి బృహత్‌పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 12: కర్నూలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ఒక బృహత్‌పథకం చేపట్టాలని అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

గుంతకల్లు, నల్గొండ, గుడివాడ పట్టణాల అభివృద్ధి పథకాలను ఈ ఏడాది అమలు జరుపుతారు. బృహత్ పథకానికి సంబంధించిన సర్వే త్వరలో పూర్తి అవుతుంది.

మచిలీపట్టణం అభివృద్ధికి సంబంధించిన మరొక బృహత్‌పథకం ప్రభుత్వం ఆమోదానికి సమర్పించినట్లు తెలుస్తున్నది.

కృష్ణయ్యర్ పౌనార్ ఆశ్రమం సందర్శన

నాగపూర్, ఏప్రిల్ 12: సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్ పౌనార్ ఆశ్రమంలో వినోబాభావేను కలుసుకొన్నారు. శ్రీ బాతేతో ఆయన 20 నిమిషాలపాటు గడిపారు.

నాగపూర్, అమరావతి, వార్ధాలలో రెండు రోజులపాటు పర్యటనకు వచ్చిన శ్రీ కృష్ణయ్యర్ సేవాగ్రామ్ ఆశ్రమాన్ని, 'గాంధీకుటీర్'ను సందర్శించారు.

కాళేశ్వరక్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తుల విరాళాలు

హైదరాబాదు, ఏప్రిల్ 12: శ్రీ కాళేశ్వరక్షేత్ర జీర్ణోద్ధరణ నిధికిగాను 'ఆంధ్రపత్రిక కార్యాలయానికి అందిన మరి కొన్ని విరాళాల వివరం క్రింద ప్రచురిస్తున్నాం:—

ప్రారంభ నిల్వ	రు. 19,352.75
శ్రీ పి. నాగేశ్వరరావు, అప్పులాంజనీ లిమిటెడ్, హైదరాబాద్	21.00
శ్రీ కొలను సత్యనారాయణ హైదరాబాద్	15.00
	రు. 19388.25

విజయవాడలో...

ప్రారంభ నిల్వ	రు. 1480.15
శ్రీ దుర్గా కళామందిరం పిబ్బంది, విజయవాడ	127.00
శ్రీ తాటికొండ నారాయణ మూర్తి, విజయనగరం	25.00
శ్రీ వర్షతనేని వేణుగోపాల్, పసుంతవాడ	10.00
శ్రీ కేశవం హనుమంతరావు, మంగళగిరి	10.00
శ్రీ పి. నాగలక్ష్మయ్య, కర్నూలు	10.00
శ్రీమతి జి. కమలమ్మ, గుంటూరు	10.00
	1672.15

"కాళేశ్వర క్షేత్రం"

కాళేశ్వరమనేది కరీంనగర్ జిల్లాలో, మందెన తాలూకాకుచెందిన సుప్రసిద్ధ శైవక్షేత్రం. మంథెనకు తూర్పు దిక్కుగా, దాదాపు 30 మైళ్ళదూరాన, గోదావరినదికి దక్షిణతీరాన వెలసివుంది.

ఈ ప్రదేశంలోనే, 'ప్రాణహిత' అనే ఉపనది, గోదావరినదిలో కలుస్తున్నది. ఈ పావన సంగమస్థానంలో, శివుడు కాళేశ్వరునిగా పూజలందుకొనుచున్నాడు. శివునికి గల సహస్రనామాలలో 'కాలుడు' అనేది గూడ ఒకటి. ఈనామం, అతని విలయకారక అంశను సూచింప చేస్తుంది.

శ్రీశైలం, దక్షారామం, కాళేశ్వరం అనే మూడు శైవక్షేత్రాల నడుమ గల ప్రదేశమే 'త్రిలింగదేశం' అని వ్యవహరింపబడింది. ఈ త్రిలింగదేశంలో నివశించేవారే 'త్రిలింగులు'. త్రిలింగులు అనే ఈ పదమే, కాల్క్రమాన 'తిలింగులు' లేదా 'తెలింగులు' అనే ప్రయోగంలోకి వచ్చింది. ఈవిధంగా 'త్రిలింగ' మనేది, 'తెలంగు' అనే పదానికి పూర్వాధారమైనవుంది. త్రిలింగ మనే దేశనామం, ప్రాచీన శాసనాలలో పెక్కుచోట్ల కందని, పండితులు చెప్పారు.

త్రిలింగాలను గూర్చిన సందర్భంలో, ప్రతాపరుద్ర చక్రవర్తికి ఆస్థానకవి ఇవ విద్యానాథుడు, తనరచించిన 'ప్రతాపరుద్ర యశోభూషణం' అనే అలంకార గ్రంథంలోని ఒక శ్లోకంలో, కాళేశ్వర క్షేత్రాన్ని ప్రథమ వర్ణాయంగా, పేర్కొన్నాడు. అయితే, అంతకుముందుగానే, మహాకవి దండి తన సంస్కృతకావ్యం 'దశకుమార చరిత్రం'లో, ఆంధ్రనగరాలని కొన్నిటిని పేర్కొన్నాడని, వీటిల్లో 'కాళేశ్వరం' కూడ ఒకటిగా వుందనీ, ఒక శ్లోకంలో 'కాళేశ్వరారాధనం' అనేమాట వుందనీ, సాహితీవేత్తలు చెప్పున్నారు. లక్షణ శాస్త్రకారులైన అప్పకవి, ఆహోబిలపతి కవి, పిఠ్ఠాపురం పెద్దన, తమకావ్యాలలో, త్రిలింగదేశ ప్రశంసచేస్తూ, కాళేశ్వర క్షేత్రాన్ని త్రిలింగాలలో ఒకటిగా అభివర్ణించారు.

కాళేశ్వరక్షేత్రాన్ని గురించిన ప్రస్తావన, బ్రహ్మాండపురాణంలో వుంది. స్కాందపురాణంలో, ప్రత్యేకంగా 'కాళేశ్వర ఖండము' అనే అధ్యాయమే వుంది.

వేమూరి శ్రీరామచంద్రమూర్తి

అందులో కాళేశ్వర స్థలమహాత్మ్యం చాటి చెప్పే కథలు వున్నాయి.

శాతవాహనవంశానికి పూర్వీకుడైన ఆంధ్ర మహావిష్ణువు, కాళేశ్వరప్రాంతాన్ని సరిహద్దుగా చేసికొని, ఆంధ్రరాజ్యస్థాపన చేశాడని అంటారు. కాళేశ్వరంలో జైన, బౌద్ధ, అవశేషాలచ్చాయలు కనపడటం వల్ల, ఇది ఆ కాలంనాటికే పేరుపొందిన దని చెప్పాలి. ఆ తర్వాత, ఒక దశలో, ఇది శైవక్షేత్రంగా రూపు రేఖలు దిద్దుకొని వుండవచ్చు.

క్రీ. శ. 9వ శతాబ్దినాటినుండీ, శాసనాలలో 'త్రిలింగదేశ' పదాన్ని ఉదహరిస్తుండగా, క్రీ. శ. 1300 సంవత్సరాల కల్లా, సాహిత్యంలో కాళేశ్వర క్షేత్ర ప్రశస్తి అధికమయింది. పురాణాలలో కాళేశ్వర ప్రశస్తి ఎప్పుడూనే చోటు చేసుకుని ఉంది.

ఒకేపాన పట్టమునైన, రెండులింగములు లుండటం ఇక్కడి ప్రత్యేకత. ఒకటి కాళేశ్వరలింగంకాగా, రెండవది ముక్తీశ్వర లింగం. ముక్తీశ్వరలింగానికున్న రెండు బిలములలో ఎంత నీరుపోసినా, అంతా ఎక్కడికో ప్రవహిస్తూ వుంటుందని, శ్రీరాముడు వనవాసదీక్షలో, 'కాళేశ్వర' ప్రాంతంలోనూ సంచరించాడని స్థానిక కథనాలు వున్నాయి. ఇక్కడే బ్రహ్మకు, సరస్వతికి, కూడ ఆలయాలు వుండటం ఒక విశేషం. ఇవిగాక, బిందుమాధవుడు, అన్నపూర్ణ, మొదలైన ఇతర దేవతలకు కూడ ఆలయాలు ఎప్పుడో వెలసినవి.

కాళేశ్వరాలయంలో రనవత్తరమైన కళాఖండాలు కొన్నివున్నాయని శిల్పశాస్త్రవేత్తలు మెచ్చుకున్నారు. ఈ ప్రాంతం, సహజంగా, తూర్పు చాళుక్యుల, కాకతీయుల శిథిల సామ్రాజ్య వైభవాన్ని గుర్తుకు తెస్తుంది.

చరిత్ర ప్రసిద్ధి కల్గిన ఈ 'కాళేశ్వర క్షేత్రం' ఈనాడు శిథిలావస్థకు చేరుకుంది. ఇది గమనించిన, శ్రీశ్రీశ్రీ శృంగేరి పీఠాధిపతి, శ్రీశ్రీశ్రీ కంచికామకోటి పీఠాధిపతుల ఆదేశంమేరకు, ప్రభుత్వం వారు దీని పట్ల ఆసక్తిచూపి, ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఈ జీర్ణోద్ధరణ పవిత్రకార్యానికి ఒకసంఘం ఏర్పడి, ఆంధ్రపత్రికాధిపతుల సహకారంతో, నిధి సేకరణ జరుగుతున్నది.

పరమేశ్వర సంకల్పానికి, భక్తజనుల అభిమానం, ఆంధ్రపత్రికాధిపతుల దీక్ష తోడుకూగా, కాళేశ్వర ప్రాచీనవైభవం అనతికాలంలోనే అందరికీ దర్శనీయం అవుతుందని ఆశిద్దాం.

ఆకాశవాణి

మంగళవారం - ఏప్రిల్ 13

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని: ఎస్. ఎస్. రాజశేఖరం, త్యాగరాజుల కృతులు 6—55 కొత్తపాట 7—15 చైతన్యరథం 7—30 చిత్రసీమ 8—25 పచ్చతోరణం 8—30 ఎస్. సీతారామానుజాచారి: గానం.

మ. 12—05 ఎస్. సీతారామానుజాచారి: గానం 12—20 హిందీపాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ: 1—20 పాడి—పంట 1—30 వనితావాణి.

సా. 5—30 ఈపాట నేర్చుకుందాం 5—45 సంగీతసుధ: టి. చౌడయ్య: వయొలిన్ 6—35 గ్రామసీమలు 6—55 మాటా—మంతీ 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7—45 ఈనాటి విషయం 8—00 నాటిక 8—30 భారత భారతి 8—45 కుటుంబ నియంత్రణ ఆవశ్యకత—పాటించే విధానాలు డా. ఆర్. అన్నపూర్ణ ప్రసంగం 9—45 రాగం, తానం, పల్లవి ఎస్. సిహెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, కె. సీతారాం: మృదంగం.

హైదరాబాదు-బి

ఉ. 9—05 ఎల్. రాయన్న: క్లారినెట్.

మ. 1—45 వాద్యసంగీత్ 2—00 ఫిల్మిగానే 2—30 స్త్రీల కార్యక్రమం (హిందీ).

రా. 8—05 గ్రామ్ ఫోన్ బ్యాంక్: ఎస్. సి. నాగర్: ప్రసంగం 8—25 శాస్త్రీయ సంగీత్ 8—35 సుగమ్ సంగీత్, శాంతి హిరానంద్, అనితా తల్వార్, ఎస్. నియాజీ బృందం 9—00 ఎల్. రాయన్న: క్లారినెట్ 9—30 నైరంగ్.

యువవాణి

ఉ. 7—05 కె. రేణుఅయ్యంగార్: గానం 7—50 రేడియో కళాశాల 8—30 భిరత్ కలామే సాక్ గజ్జే.

సా. 5—30 ఖతోం కె జవాబ్, ఫిల్మీగాన, హమారే మహమ్మదీకర్ 6—10 హిందూస్థానీ సంగీతం: ఎల్. బి. రాగిణి: సితార్ 7—05 రంగుల తెర, చిత్రసీమ, క్రీడాలోకం.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని, దేశభక్తి గేయం, హనుమాన్ మంజరి, భజనలు 7—30 అదువిన్యాసం 7—45 చిత్రతరంగిణి 8—25 కొత్త మలుపు 8—30 ఎ. మనోరమ: వయొలిన్.

మ. 11—45 చిత్రతరంగిణి 12.05 ఎ. మనోరమ: వయొలిన్ 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రతరంగిణి 1—20 పసిడి పంటలు 1—30 వనితావాణి 2—10 చిత్రతరంగిణి.

సా. 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం) 5—45 హిందీ పాటం 6—05 కబుర్లు 6—30 యువవాణి 7—00 మార్కెట్ ధరలు 7—15 పంటసీమలు 7—45 హైదరాబాదు వరె 8—00 నాటిక 8—30 పాన్పా—పాగడ 8—35 వాద్య బృందం 9—45 రాగం, తానం, పల్లవి: ఎస్. సిహెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, కె. సీతారామ్: మృదంగం.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నదాశివ బ్రహ్మేంద్రకీర్తనలు 6—40 సుభాషితాలు పి. సుబ్బరామయ్య 7—30 కర్ణాటక సంగీతం: ఏ. ఎస్. మునికృష్ణయ్య: నాదస్వరం 8—30 చిత్రమంజరి

మ. 12—05 చిత్రతరంగిణి 1—00 కర్ణాటక సంగీతం: ఎ. ఎస్. మునికృష్ణయ్య: నాదస్వరం.

సా. 5—45 చిత్రమాల 6—50 రాయలసీమ ధరలు, వాతావరణం 8—00 నాటిక 9—45 రాగ, తానం, పల్లవి. ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ కె. సీతారామ: మృదంగం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె).

మద్రాసు-బి

మ. 1—30 వద్య పటనం, గానలహరి, లలిత సంగీతం.

కేరళ భూస్వామి హత్య కేసులో 4 రు నక్సలైట్లకు జీవితఖైదు

పాలఘాట్, ఏప్రిల్ 12: కొంగాడ్ భూస్వామి హత్య కేసులో నిందితులు నలుగురికి స్పెషల్ జడ్జి శ్రీ బి. మాధవమీనన్ యావజ్జీవ కారాగారశిక్ష విధించారు. శిక్ష విధించబడిన వారిలో వి. పి. భాస్కరన్ అనే పార్లమెంటు సభ్యుడు కూడా వున్నాడు.

ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను వ్యాయమూర్తి విడుదల చేశారు.

ఈ హత్య 1970 జులై 30వ తేదీన కేరళలోని కొంగాడ్ గ్రామంలో జరిగింది. ఆ గ్రామంలోని ఏ. ఎం. నారాయణన్‌కుట్టి నాయర్ అనేభూస్వామి తలను తెగనేసి నిందితులు హత్య చేశారని ఆరోపణ చేయబడింది. ఈ హత్య ఆ భూస్వామి ఇంటిలోనే జరిగింది. భూస్వామి కుటుంబ సభ్యులనుంచి రు.5 వేలు చేసే నగలు కూడా నిందితులు అపహరించారని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు. ఈ కేసులో మొత్తం 36 మంది సాక్షులను విచారణ జరిపింది. వీరిలో 27మందిని 1972 లో విచారణ జరిగింది. మరో ముగ్గురు పరారీలో వున్నారు.

రాశిఫలం

13-4-1976మంగళవారం

శ్రీ సం 1898 చైత్ర మాసం 24

మేషం :— ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం :— మునుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. మిత్రుల సహాయం లభిస్తుంది.

మిథునం :— మీ కార్యక్రమాలు అడ్డువుడిగా ఉంటాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు.

కర్కాటకం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సామాజిక వ్యవహారాలు లాభిస్తాయి.

సింహం:— వ్యాపారంలో ముఖ్యమైన వస్తువులను కల్పుకొంటారు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

కన్య:— అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితి యేర్పడగలదు. వృత్తిలో ఆదాయం బాగుంటుంది.

తుల :— మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. చికాకులు యేర్పడతాయి.

వృశ్చికం :— వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సామాజిక వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం :— మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. విద్యానైపుణ్యానికి రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం :— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సామాజిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

మీనం :— ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

-మహేష్]

అయోధ్యా కాండ

యామిజోల పద్మనాభస్వామి

నీ విచ్చినవాడవు. వాటిని నవలం చెయ్యాలి కదా!

ధర్మస్త్వేవాభికామార్థం
మమ చైవాభిపోదనాత్
ప్రవ్రాజయ సుతం రామం
త్రి: అలు త్వాం బ్రవీమ్యహమ్ 9

నీవు ధర్మమార్గము నడుచరించి ప్రవర్తించాలనీ, జగత్ప్రసిద్ధమైన సంకల్పం పేరును నిలబెట్టాలని కోరుతూ నిన్ను ప్రేరేపిస్తున్నాను. ముమ్మాటికీ చెప్తున్నాను ఇదే నా కోరిక. ధర్మపాలన, ముఖ్యంగా 'కొడుకు' అనే నమకారం నిడిచిపెట్టి రాముణ్ణి అడవికి పంపు.

సమయం న మమాత్యే మం
యదిత్యం న కరిష్యసి
అగ్రతస్తే పరిత్యక్ష్యామి జీవితమ్ 10

నా కిచ్చిన వరములకు సంబంధించిన నీ ప్రతిజ్ఞను ఇప్పుడు నువ్వు చెల్లించక పోయావా? ఇదిగో నీ ముందు ఇలాగే యిక్కడే నా ప్రాణాలు వదిలేస్తున్నాను.

(నీవు ప్రతిజ్ఞా త్యాగం చేస్తే నేను ప్రాణత్యాగం చేస్తాను.)

ఏవం ప్రబోధితో రాజా
కైకేయ్యా నిర్విశంకయా
నాశక త్పాతుమున్నోక్తుం
బలివేంద్రకృతం యథా 11

ఎలా జంకూ గొంకూ లేక వరాలు సాధించాలనే సంకల్పముతో కైక దశరథుణ్ణి వాగ్బంధముతో కట్టివేసింది. ఇంద్రుని ప్రార్థనలో ఆనాడు వామనుడు బంధించిన పాశం నుంచి బలిలాగా కైక కట్టిన పాశం నుంచి దశరథుడు తప్పించుకోలేక పోయాడు.

ఉద్బాంత హృదయశ్చాసి
నివర్త్యవదవోభవన్
న ధుర్యోవై పరిష్వంతదన్
యుగచక్రాంతరం యథా 12

నక్రం లేకులో చిక్కుకున్న భృషభం లాగా నునుపు కలతపడి మొగం కకావికలై పిలవిలలాడుతున్నాడు పాపం!!

వికలాభ్యాం చ నేత్రాభ్యాం
అశ్రు స్నిగ్ధ భూమిగః
కృచ్ఛ్రాద్దీర్ఘేణ సంస్తభ్య
కైకేయీ మిద మబ్రవీత్ 13

దశరథుని నిర్ణయం

కళ్ళు నీళ్లతో నిండుకుండల్లాగవున్నాయి. గుండెల్లో పట్టు పోయింది. చూస్తున్నాడే గాని ఆ మూపులో స్పృహలేదు. ఎలాగో అతికష్టం మీద మనస్సును కుదుట పెట్టుకున్నాడు. కైకతో యిలాగన్నాడు.

(సశేషం)

మదరాసు రేసుల సెలెక్షన్‌లు

(అశ్వఘోష్)

మద్రాసు, ఏప్రిల్ 12: మంగళవారంనాడు జరుగబోయే రేసు వివరాలు:—

మొదటి రేసు

1200 మీటర్లు — 3.00 గంటలకు ప్రారంభం.

1. బ్యూప్రింట్—60, 2. పిప్పీగో—53న్నర, 3. హెూప్ స్ట్రైట్—52.

ఎంపికలు :— 1. పిప్పీగో, 2. బ్యూప్రింట్.

రెండవ రేసు

1200 మీటర్లు — 3.40 గంటలకు ప్రారంభం.

1. కరవుసిల్—60, 2. పమ్మీ క్వీన్—58న్నర, 3. లీలామహల్—54.

ఎంపికలు :— 1. లీలామహల్, 2. పమ్మీ క్వీన్.

మూడవ రేసు

1200 మీటర్లు— 4.15 గంటలకు ప్రారంభం.

1. హైర్ డాన్స్—60, 2. గ్వాలియర్ లాన్సర్—59న్నర, 3. గ్రేస్ట్రైన్—59న్నర, 4. మైటీ బేర్—53న్నర, 5. గ్రేటెల్—52న్నర.

ఎంపికలు :— 1. గ్రేటెల్, 2. మైటీ బేర్. 3. హైర్‌డాన్స్,

నాలుగవ రేసు

1400 మీటర్లు — 4.50 గంటలకు ప్రారంభం.

1. గుడ్ హార్ట్—60, 2. ప్రాక్లోస్—59 3. వింగ్స్ ఆఫ్ మార్న్—57న్నర.

ఎంపికలు :— 1. గుడ్‌హార్ట్, 2. వింగ్స్ ఆఫ్ మార్న్.

ఐదవ రేసు

1400 మీటర్లు — 5.25 గంటలకు ప్రారంభం.

1. నైట్ విండ్—60, 2. రాయల్ షాట్—59, 3. స్పో స్టార్క్—57, 4. సావనీర్—53న్నర, 5. ఇండియా కింగ్—53న్నర, 6. సావన్ ఎంప్రెస్—51న్నర, 7. స్పీస్ మన్—49న్నర, 8. జల్లీ బైస్—49న్నర.

ఎంపికలు :— 1. రాయల్ షాట్, 2. నైట్ విండ్, 3. ఇండియా కింగ్.

ఆరవ రేసు

1000 మీటర్లు — 5.55 గంటలకు ప్రారంభం.

1, రెడ్ ప్రిన్స్—60, 2. ఒరైన్ ప్రిన్స్—59న్నర, 3. రామస్వరం (లేట్ రాంఖాలీ)—56న్నర, 4. భాగ్యలక్ష్మి—54.

ఎంపికలు:—1. ఒరైన్ ప్రిన్స్, 2. రెడ్ ప్రిన్స్.

జాక్‌పాట్ : 2, 3, 4, 5, 6 రేసులు, మొదటి ట్రిబుల్ : 1, 2, 3 రేసులు, రెండవ ట్రిబుల్ : 4, 5, 6 రేసులు, మొదటి తనాలా : 3వ రేసు, రెండవ తనాలా : 5వ రేసు, డబుల్ : 5, 6 రేసులు.

మాడూరిసమస్య

కృష్ణప్ప నాయుని పల్లె కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరిలో బాంది పోస్టాఫీసు లేదు.

పాలగుళ్ళ తిరుమల కొండారెడ్డి, కృష్ణపునాయునిపల్లె గ్రామం, డి. జి. పేట పోస్టు, వయా ఏ. యస్. పురం, కనిగిరి తాలూకా (ప్రకాశం).

నర్దార్ నగర్ సమస్య

మా గ్రామంలో మంచినీటివసతి బాగా లేదు. దవాఖానా కూడాలేదు.

కె. బాలయ్య, కె. హనుమంతు కుమారుడు, సర్దార్‌నగర్‌పోస్టు, చేర్ల, (హైదరాబాదు).

క్రిష్టిపాడు సమస్య

మా జనాభా 5000. వూరికి జనరల్ ఆసుపత్రి లేదు.

ఎమ్. పెద్ద సుబ్బయ్య, క్రిష్టిపాడు, కోవెంకుంట్ల తాలూకా (కర్నూలు).

ఆహారలేమివల్ల వచ్చే రోగాలు-2

గతవారం ఆహారలేమివల్ల వచ్చే రోగాలను గురించి కొంతవరకు తెలియ జేశాను. ఈ వారం ఆహారం తగినంత ప్రమాణంలో శరీరానికి అందక పోవటంవల్ల వచ్చే రోగాన్ని గురించి తెలుసు కొందాము.

ఇలా ఏర్పడే కొరతను ఆంగ్లంలో "పర్ ట్యూబ్రిషన్" అంటారు.

ఈరోగం ఏర్పడటానికి దోహదంచేసే కారణాలు

(1) తినటానికి తగినంత మేరకు ఆహారం లభ్యంకాక పోవటం

(2) జీర్ణాశయంలో ఏరడగలిగే కొన్ని రోగాలవల్ల, తిన్న ఆహారం జీర్ణంకాకపోవటం తద్వారా శరీరానికి తగినంతమాత్రంలో పోషక పదార్థాలు అందక పోవటం

(3) శరీరంలో కొన్ని విపరీత పదార్థాలు పేరుకు పోవటం, ఉదాహరణకు లివర్ మూత్రపిండములు మొదలయినవి సరిగా పనిచేయకపోవటంవల్ల కొన్ని రసాయనిక మార్పులు రక్తంలో ఏర్పడి, ఆహారం జీర్ణమయ్యే విధానంలోనే మార్పులేర్పడి, తద్వారా శరీరానికి తగినంతగా ఆహార పదార్థాలు లభ్యం కాకపోవటం జరుగుతుంది.

(4) శరీరంలో చిరకాలంగా పేరుకొనిన దీర్ఘరోగాల ప్రభావంవల్ల శరీరానికి తగినంత ఆహారం లభ్యం కాకపోవటం. ఇలా రెండు విధాలుగా ఈ రోగం ఏర్పడటానికి అవకాశం ఉన్నది. ఆ రోగంవల్ల రోగికి మామూలుకన్నా ఎక్కువ ఆహారం అవసరమవటం, అదే సమయంలో అంతఆహారం రోగి తీసుకోలేని పరిస్థితిలో ఉండటం, రెండు మార్గంలో రోగి యొక్క శరీరక వ్యవస్థవల్ల మామూలుగా తినగలిగే ఆహారం కన్నా ఎన్నో రెట్లు తక్కువగా మాత్రమే తీసుకోగలిగి ఉండటంవల్ల శరీరానికి తగినంత పోషక పదార్థాలు లభ్యంకాక పోవడం జరుగుతుంది.

రోగ లక్షణాలు

ఈ విధంగా ఏర్పడే రోగం ఎక్కువ చిన్నపిల్లలలో కనిపిస్తుంది. ఆహారంలో ఇది వరకే వివరించిన "కేలరీ"ల ప్రమాణం తక్కువ అవటంవల్ల, పిల్లల పెరుగుదల ఆగిపోవటం లేక చాలా తక్కువగా ఉండటం, బరువుతగ్గటం ముఖ్యంగా కనుబడే లక్షణం, బరువు తగ్గటం మొదట చాలా త్వరితంగానూ, తర్వాత అంచెలఅంచెలుగానూ జరుగుతుంది.

ఇలా తగ్గుతూ వచ్చే బరువు ఒకనిర్ణీత పరిధిలో ఆగిపోవటం ఈ రోగ ప్రత్యేకత. ఇలా జరగటానికి ముఖ్యకారణం శరీరం మారిన విధానానికి తగినట్లుగా తనతత్వాన్ని మార్చుకోవటమే! ఇలా జరిగే శరీరక మార్పులలో గమనించతగ్గవి కండరాలు (గంధులు మొదలయినవాటి సమాజప్రమాణం తగ్గి కృశించి పోవటంవల్ల తక్కువ శక్తిని మాత్రమేవాడుకోవటం, శరీరంలోని జీవకణాలు తక్కువ ఆహారాన్ని శక్తిని వెచ్చించటం.

బరువు కొంత మేరకు తగ్గిపోవటంవల్ల శరీరకదలికలకు తక్కువ శక్తి మాత్రమే అవసరపడటం, పైగా అవసరపడు శరీరక కదలికలు లేక కూర్చోవటం తప్పితే దృష్టాంతరగటం, అనేవి ముఖ్యకారణాలు అనే చెప్పవచ్చును.

రోగినబ్బగా పీలగా తయారవటం, చర్మం ముడుతలుపడిపోవటం, వలువడి ఎండిపోయినట్లు కనబడటం. వెంట్రుకలుఎండిపోయి నిక్కబొడుచుకొనిఉండటం, కండ్లు కాంతివిహీనమై లోనుకుపోయి ఉండటం ఈ రోగులకు ఉండే అదనపు లక్షణాలు.

ఇలా కొంత కాలం ఉన్నతర్వాత రోగి లోని రోగ నిరోధక శక్తులు సరిగా పని చేయక పోవటంవల్ల, జీర్ణకోశంలో క్రిములు చేరి విరేచనాలు, డోకులు మొదలయినవి రోగులు ఏర్పడటం జరుగుతుంది.

ఇలా జరగటం వల్ల, శరీరంలోని ముఖ్య లవణాలు, ధాతువులు బహిర

ఆహార మండలాల భవిష్యత్తు: కేంద్రమంత్రి జగ్‌జీవన్‌రాం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 13: ఆహార మండలాలగూర్చి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాల గూర్చి ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడగలమని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జగజ్జీవన్‌రాం ఇవాళ రాజభవనం అతిథిగృహంలో పత్రికలవారి ప్రశ్నకు బదులుగా చెప్పారు. దక్షిణ రాష్ట్రాలన్నీ ఒక ఆహారమండలంగా చేయాలని కేంద్రాన్ని కోరామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ మధ్య శాసన సభలో చెప్పి ఉన్నారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జువ్వాది చొక్కారావు ఇవాళ శ్రీ జగజ్జీవనరాంతో రైతుల సమస్యల, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం చెయ్యవలసిన సహాయాన్ని గూర్చి మాట్లాడారు. రెండవ పంట పరిస్థితి, పరిపంటకు డెల్టాలో దోమ కాటువల్ల వచ్చిన నష్టాన్ని గూర్చి వారు సమాలోచనలు చేశారు. క్రిందటి పంటలో గూడా ఈ జబ్బువల్ల పంట కొంత దెబ్బ తిన్నది. పెద్ద ఎత్తున ఈ పీడను ఎదుర్కోవడానికి పెరికిక్రాట్లు, మందులు గావాలి. అందుకు ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేస్తోంది. దానికి కేంద్ర సహాయం అవసరమని మంత్రి కోరారు. పరిపీడల నివారణకు ఒక శాసనంచేసి ఈ పీడలను అదుపులోకి తెచ్చే విషయంగూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు ఈ కార్యక్రమంలో కొంత సహాయం గూడా చేయాలి. పంటల రక్షణ పథకాలకు కేంద్ర సహాయాన్ని గూర్చి గత వారం కేంద్ర మంత్రి శ్రీ షిండేతో చర్చలు జరిపిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు, కేంద్ర మంత్రి శ్రీ జగజ్జీవనరాంతో ఇవాళ మాట్లాడారు. ఎరువుల ధరలు తగ్గించాలనీ, ధాన్యం ఉత్పత్తి పెంచడానికి కేంద్రం ఇంకా కొంత సహాయం పెంచాలని రాష్ట్ర మంత్రి కేంద్ర మంత్రికి వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ జగజ్జీవనరాంను ఈ సాయంత్రం కలుస్తున్నారు.

రాజధానిలో స్వాగతం

హైదరాబాదు, ఏప్రిల్ 12 : కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజ్జీవనరాం ఇవాళ ఉదయం విమానంలో హైదరాబాద్‌కు హరిజన సభల ఉపసంహార సమావేశానికి వచ్చిన సందర్భంలో విమానాశ్రయంలో హార్దిదయపూర్వక స్వాగత మివ్వబడినది. పలు సంస్థలవారు వారికి స్వాగతమిచ్చారు. రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, సహకారమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రభృతులు, పలువురు శాసనసభ్యులు అధికారులు అనధికారులు ఉన్నారు. మంత్రులు శ్రీ జె. చొక్కారావు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు వారి వెంట రాగా కారులో రాజభవనంలోని అతిథిగృహానికి వారు వెళ్లారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు వారితో రాష్ట్ర వ్యవసాయ సమస్యల గూర్చి కొంతసేపు మాట్లాడారు.



ఆంధ్ర ప్రాచ్యకళాశాలలో గత వారం విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఉపన్యసించిన దృశ్యం. అధ్యక్షతవహించిన శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం, ప్రధానాచార్యుడు శ్రీ విశ్వనాథశర్మ, కళాశాల కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణ చిత్రంలో వున్నారు.

రు. 20 లక్షలతులారం ప్రాజెక్టు నిర్మాణం: ముఖ్యమంత్రి ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 12: ఖమ్మం జిల్లాలో తులారం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనులు వెంటనే ఆరంభించవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఉత్తర్వులు జారీచేశారు.

ఈ ప్రాజెక్టు యొక్కందు తాలూకాలో హరిజన గిరిజన వర్గాలు నివసించే ప్రాంతంలో వున్నది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల సుమారు 10 వేల ఎకరాలు సాగుబడికి వస్తాయని అంచనా.

చరిత్ర ప్రసిద్ధమైన ఈ ప్రాజెక్టును కాకతీయులు నిర్మించారు. 700 సంవత్సరాల క్రిందట ఉపయోగంలో లేదు, ఈ ప్రాజెక్టును పునర్నిర్మించి ఉపయోగంలోకి తీసుకు రావాలని దాదాపు 40 సంవత్సరాల నుంచి తులారం రైతు ప్రాజెక్టు సంఘం సంస్థాపకుడు శ్రీ బి. ఎస్. గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అది ఈ నాటికి కార్యరూపం ధరిస్తున్నది. అందుకు శ్రీ గుప్తా ఏమ్యెల్యేమంత్రిని అభినందిస్తూ ఒక ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి ఖమ్మం వెళ్లినప్పుడు తులారం ప్రాజెక్టు రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ. ఎ సాదిరావు, శ్రీ బి. ఎస్. గుప్తా ఈ ప్రాజెక్టు విషయంలో తక్షణ చర్యలు చేసుకోవాలని విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు.

ఈ ప్రాజెక్టు రు. 20 లక్షల ఖర్చుతో నిర్మించవచ్చునని సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. శివయ్య సమగ్రమైన ఒక రిపోర్టును తయారు చేశారు.

సాంకేతికమైన అడ్డంకులు ఇంకేమీలేవు గనుక, త్వరలో శంకుస్థాపన చెయ్యవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ గుప్తాకు పోనీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. (ఎ. ఎస్. ఎస్.)

గనులవద్దనే సూపర్ థర్మల్ కేంద్రాలు: తాతారావు సూచన

జబల్‌పూర్, ఏప్రిల్ 12: సూపర్ థర్మల్ విద్యుత్కేంద్రాలను బొగ్గుగనులవద్ద నెలకొల్పాలని, జాతీయ విద్యుత్ గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలని, విద్యుత్‌కొరతను తీర్చడానికి ఇది అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యున్మండలి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. తాతారావు నిన్న గొక్కి చెప్పారు.

మధ్యప్రదేశ్ విద్యున్మండలి ఇంజనీర్ల సంఘం ఆరవ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ గనులకు దూరంగా వుండేచోట్ల విద్యుత్కేంద్రాలను నిర్మించడంపై సంపూర్ణమైన నిషేధం ఉండాలని ఆయన సూచించారు.

దేశం అంతటా విద్యుత్‌రేట్లు ఒకేవిధంగా ఉండాలని, అప్పుడు పరిశ్రమలను నెలకొల్పేవారు విద్యుత్‌రేట్లను గురించి వివిధ రాష్ట్రాలతో బేరాలాడవలసిన అవసరం ఉండదని కూడా ఆయన గొక్కి చెప్పారు. ఇందుకు నాందిగా కేంద్ర ప్రభుత్వం వివిధ అణు విద్యుత్కేంద్రాలలోని పరిస్థితితో నిమిత్తం లేకుండా ఆ విద్యుత్కేంద్రాలలో విద్యుదుత్పాదనకు సగటున ఎంత ఖర్చవుతున్నదో లెక్కగట్టి అణువిద్యుత్‌కు యూనిట్‌కు ఒకే రేటును నిర్ణయించాలని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వం అభివృద్ధియ్యే మిగులు విద్యుచ్ఛక్తిని కొని విద్యుత్‌కొరత ఉన్నచోట్లకు దానిని ఒకే రేటుకు పంపిణీచేయడం కూడా అవసరమని ఆయన సూచించారు.

వివిధ అత్యవసర వస్తువుల ధరలను ఆదుపులో పెట్టడం జాతీయ విధానం కాబట్టి, విద్యుచ్ఛక్తి కూడా అత్యవసరవస్తువే కాబట్టి న్యాయమైన ధరలకు మించి విద్యుచ్ఛక్తిని అమ్మనివ్వరాదని ఆయన తెల్పారు. ముందుగా నిర్ణయింపబడిన రేటుకు తప్పించి, విద్యుత్ సరిసమానంగా పంపిణీ కావడానికి వీలిచ్చే ప్రాతిపదికపై తప్పించి విద్యుత్‌ను కొనడం, అమ్మడం జరగనివ్వరాదని ఆయన చెప్పారు.

అవార్డులు పొందిన వారికి సత్కారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: ధైర్య సాహసాలకుగాను అవార్డులు ప్రదానం చేయబడిన రక్షణ సిబ్బంది సభ్యులు, తదితరులకు రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ నిన్న రక్షణ దళాల అధికార్ల సంస్థలో స్వాగత సత్కారాలు జరిపారు. త్రివిధబలాల అధిపతులు, తదితరులు హాజరయ్యారు.

ఈ బహుమతులు పొందిన వారిలో, ముఖ్యంగా మరణించిన వ్యక్తుల తరపున బహుమతులు స్వీకరించిన వారి భార్యలు, తల్లులు, కుమారులలో రక్షణ మంత్రి స్వయంగా మాట్లాడారు.

పల్లెటూళ్లలో సినిమా హాలుల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం

రాజమండ్రి, ఏప్రిల్ 12 : గ్రామీణ ప్రాంతాల్లో సినిమా థియేటర్ల నిర్మాణానికి పెట్టుకున్న 23 దరఖాస్తులను ఎనిమిదింటికి ప్రభుత్వం ఆమోదం తెల్పినట్టు చలనచిత్ర అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ ఇ. వి. సుబ్బారావు తెలియజేశారు.

ఆమోదించిన దరఖాస్తులలో రెండు తూర్పు గోదావరిజిల్లా, రెండు నెల్లూరు జిల్లా, రెండు గుంటూరు జిల్లా, కర్నూలు పరంగల్లు జిల్లాలలో ఒక్కొక్కటి. తక్కిన దరఖాస్తులు పరిశీలనలో వున్నాయి.

థియేటర్ల నిర్మాణానికి ప్రభుత్వం రు. 3 లక్షలు గాని, మూడింట రెండు వంతుల ఖర్చు (ఏది తక్కువయితే అది) గాని, ధరిం చడం జరుగుతుందని, బుకింగ్ 60 నెలసరి వాయిదాలలో తీర్చవలసి వుంటుందని, 12 శాతం వడ్డీ వుంటుందని ఆయన చెప్పారు.

నిజామాబాదు, విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, చిత్తూరు, పొద్దుటూర్‌లలో ఆడిటోరియంలో నిర్మిస్తున్నారు. అందుకు కార్పొరేషన్ రు. 5 లక్షలు ఇస్తుంది. రు. 2 స్థల లక్షలు తిరుమల తిరుపతి దేవస్థానం ఇస్తుంది. తక్కిన ఖర్చు స్థానికులు భరించవలసి వుంటుంది. అని ఆయన వివరించారు.

కేంద్ర మంత్రులకు గవర్నర్ విందు

హైదరాబాదు, ఏప్రిల్ 12 : రాష్ట్ర గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న రాత్రి రాజభవనంలో టీపారు గవర్నరు శ్రీ భండారే కేంద్ర మంత్రులు శ్రీ రామ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కొత్తరఘురామయ్య ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావులకు విందు నేశారు.

ఇత్తడి పాత్ర సామగ్రి ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : భారతదేశం నుంచి పశ్చిమ ఐరోపా దేశాలకు ఇత్తడి పాత్ర సామగ్రి ఎగుమతులు 1974—75లో బాగా పెరిగాయి. 1972—73లో ఆ దేశాలకు 12న్నర లక్షల రూపాయల విలువ చేసే ఇత్తడి పాత్రలు ఎగుమతి కాగా 1974—75 లో రు. 42 లక్షల 60 వేల విలువ చేసే సామగ్రి ఎగుమతి అయింది.

మనదేశంలో తయారైన ఇత్తడి పాత్ర సామగ్రిని అత్యధికంగా దిగుమతి చేసుకొన్న దేశం పశ్చిమజర్మనీ. భారతదేశం 1974—75 లో 50కి పైగా దేశాలకు ఇత్తడి పాత్ర సామగ్రిని ఎగుమతి చేసింది.

108 ఏళ్ల శ్రీమతి తూము రాజ్యలక్ష్మమ్మ కాలధర్మం

భద్రాచలం, ఏప్రిల్ 12 : 108 ఏళ్ల శ్రీమతి తూము రాజ్యలక్ష్మమ్మ క్రిందటి మంగళవారం విజయవాడలో మరణించారు. ఆమె భద్రచలానికి చెందిన కీ. శే. తూము వెం కటరత్నం పంతులు భార్య. వారికి మగపిల్లలు కుమారులు, అందరు గురు కుమార్తెలు, 200 వరకు మనుమలు వున్నారు.

ఒకప్పుడు భద్రాచల దేవస్థానంలోవున్న ప్రముఖ కవి భక్త తూమల నరసింహదాసు వంశానికి చెందిన ఈవిడ 100 ఏళ్ల జన్మదినాలను 1974 లో ఆకాశవాణి ప్రసారం చేసింది. (ఎ. ఎస్. ఎస్.)

వ్యక్తుల రహస్యాల ప్రచురణపై ఆంక్షలు: ప్రెస్ కౌన్సిల్ విమర్శ

లండన్, ఏప్రిల్ 12: ప్రజల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన వివరాల ప్రచురణపై ఆంక్షలు విధిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం శాసనాలు చేయడాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో నెలకొల్పబడిన ప్రెస్ కౌన్సిల్ నిరసించి విమర్శించింది.

ఎడిన్‌బరాలో పెరిగి మార్గరెట్, ఆమె భర్త లార్డ్ స్నోడాన్ వేరుపడినప్పుడు పత్రికలలో ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివరాలన్నీ ప్రచురించబడ్డాయి. ఆ తరువాత వ్యక్తుల రహస్యాలు, ఆంతరంగిక విషయాలను పత్రికలు ఎంతవరకు ప్రచురించవచ్చు అనే విషయంపై తర్జనభర్జనలు జరిగాయి. ఆంతరంగిక విషయాలను ప్రచురణను నిషేధించే శాసనం ప్రజాధీనప్పుడు పత్రికలు నడుచుకోకూడదని ప్రెస్ కౌన్సిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

వ్యక్తుల ఆంతరంగిక విషయాలు అనే మాటకి శాసనం ద్వారా నిర్వచనం చెప్పడం సాధ్యంకాదని, అందువల్ల ఈ విషయాలపై శాసనం చేయడం సమంజసంకాదని ప్రెస్ కౌన్సిల్ పేర్కొన్నది.

అయితే వ్యక్తుల ఆంతరంగిక వివరాల వివరాలను ప్రచురించే హక్కును దుర్వినియోగం కాకుండా ప్రెస్ కౌన్సిల్ ఆరు సూత్రాలతో ఒక విధానాన్ని సూచించింది. న్యాయంగా ప్రజల ఆసక్తి దృష్ట్యా వెల్లడించవలసిన అంతరంగిక వ్యవహారాలు మాత్రమే పత్రికలు ప్రచురించాలని కౌన్సిల్ కోరింది. అప్రస్తుతంగా వ్యవహరించడం, నివారణగాదని, విషయాలను వెల్లడించడం ప్రజాస్వామ్యంలో పత్రికలపై గల ముఖ్యమైన బాధ్యతలని, సక్రమంగా వివరం ప్రచురణపై ఆంక్షలు విధిస్తూ శాసనాలు చేయడంవల్ల పత్రికలు ఈ బాధ్యతలను నెరవేర్చడం కష్టం కాగలదని ప్రెస్ కౌన్సిల్ హెచ్చరించింది.

ఆర్థిక పరిశీలన: సముద్ర మథనం

లండన్, ఏప్రిల్ 12 : ప్రధాని 20 సూత్రాల ప్రణాళిక సముద్ర మథనంలో ఉద్భవించిన అమృతాన్ని అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా అభివర్ణించారు.

పూర్వం రాక్షసులు దేవతలు కలసి సముద్రాన్ని మథించినప్పుడు ఎన్నో అమూల్యాలు అవతరించాయి. గిట్టనివారు, ప్రతిపక్షాలు దేశంలో అల్లకల్లోలం సృష్టించినప్పుడు ప్రధాని ఎంతో వెలుకువతో వ్యవహరించి ఆర్థిక ప్రణాళికను ప్రకటించారు. ఇది సముద్ర మథనంలో ఉద్భవించిన అమూల్య రత్నంలాంటిది—అని ఆయన అన్నారు.

దేశంలో కలో కూడా కనిపించని అభివృద్ధి ఇప్పుడు కళ్లవ ఎందు కనిపిస్తున్నది. ఇది శుభసూచకం అన్నారు.

న్యాయ సహాయానికి 4 లక్షల కేటాయింపు: ఖర్చయింది 23 వేలే

కర్నూలు, ఏప్రిల్ 12: పేదలకు న్యాయ సహాయానికిగాను రాష్ట్రప్రభుత్వం గత యేడాది రు. 4 లక్షలు కేటాయించగా సరైన ప్రచారం, సహాయం మంజూరులోగల చిక్కులు కారణంగా రు. 23 వేలు మాత్రం ఖర్చుచేయడం జరిగిందని న్యాయశాఖమంత్రి శ్రీ అనీఫ్‌పాషా నిన్న ఇక్కడ పత్రికల వారికి తెలియచేశారు.

వర్తమాన సంవత్సరంలో ఇందుకు మరో రు. 4 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని, దానిని సక్రమంగా వినియోగించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని ఆయన వివరించారు.

7వ తరగతి ఫలితాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 : మహబూబ్‌నగర్ జిల్లాలో 7వ తరగతి పరీక్షకు 9,103 మంది అభ్యర్థులు హాజరుకాగా 4,015 మంది ఉత్తీర్ణులైనట్టు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి జె. సైరస్ తెలియజేశారు. మొత్తంమీద ఇక్కడ 44 శాతం ఫలితాలు వచ్చాయి.

62 పాఠశాలకు నూరుశాతం ఫలితాలు వచ్చాయి. 36 పాఠశాలల్లో అసలు ఒక్కరూ ఉత్తీర్ణులు కాలేదు.

నెల్లూరు

7వ తరగతికి హాజరయిన 10,983 మందిలోను 2,236 మంది పాసయ్యారు. మొత్తంమీద 23 శాతం ఫలితాలు వచ్చాయి. 29 ప్రభుత్వోన్నత పాఠశాలలో, 9 ఉన్నత పాఠశాలలో, ఒక జూనియర్ కాలేజీలో అసలు ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు. (ఎ. ఎస్, ఎస్.)

శ్రీ రఘురామయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 12 : కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇవాళ విమానంలో ఢిల్లీ వెళ్లారు.

తిరుమలలో 500 పెళ్లిళ్లు

తిరుమల, ఏప్రిల్ 12 : పెళ్లిళ్లసీజను గనుక, తిరుమల దేవస్థానం వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంతంలో వివాహనంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. నిన్న ఇక్కడ 500 పైగా పెళ్లిళ్లు జరిగాయి.

ఇందులో ఎక్కువభాగం ప్రజలు తరగతులకు చెందిన నభూతపరులు. వీరు రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలకి చెందినవారు.

కర్నాటక రాష్ట్ర అటవీ శాఖ

No. B 1 / CR-14 / DTS / 75–76 Notification.

కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వారి ఆఫీసు, కెనరా సర్కిల్, ధార్వాడ్.

ఈ క్రింద పేర్కొన్న ప్రభుత్వ కలప డిపోలో లభించే కలపను ఆయా డిపోల కెదురుగా పేర్కొన్న తేదీలలో బహిరంగ వేలములో విక్రయించెదరని యిందుమూలముగా తెలియపరచడమైనది.

వ.నెం.	డిపో పేరు	అమ్మకం తేది	విక్రయించు సుమారు పరిమాణం: టేకు కలప దుంగలు	టేకు కలప కోతకలప	అడవి కలప దుంగలు	అడవి కలప కోతకలప	టేకుస్థంభ ములు	అడవిక్షర దుంగలు	రేణిరైశ్వ స్లీపర్లు	రేణిసాన్ టింబరు	అమ్మకం నిర్వహించు అధికారి
1	2	3	4	5	6	7	8	9	10	11	12
			ఘ.మీ	ఘ.మీ	ఘ.మీ	ఘ.మీ	సంఖ్య	సంఖ్య	సంఖ్య	ఘ.మీ	
1.	హొన్నావరి	15.4.76	—	—	600	—	—	—	—	—	డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ హొన్నావర్ (ఉ.కెనరా)
2.	భటకల్	16.4.76	7	—	250	—	750	—	—	—	
3.	ఎస్సి	17.4.76 నుండి 20.4.76	—	—	6150	—	12000	500	—	—	డి. ఎస్. ఒ. సిర్సి (ఉ.కె.జిల్లా)
4.	ముండగోడ్	21.4.76 నుండి 24.4.76	2400	—	9000	—	8000	3200	—	—	డి. ఎస్. ఒ. యెల్లాపూర్ (ఉత్తర కెనరా జిల్లా)
5.	కిర్‌వాటి (దుంగలు)	26.4.76 నుండి 4.5.76	3250	—	16800	—	10850	6300	—	—	
6.	కిర్‌వాటి (కోతలు)	5.5.76	—	60	—	40	—	—	2000	—	
7.	అల్నవార్ (కోతలు)	6.5.76	—	1145	—	—	—	—	1200	1900	డి. ఎస్. ఒ. హలియాల్ (ఉత్తర కెనరా జిల్లా)
8.	అల్నవార్ (దుంగలు)	7.5.76 నుండి 11.5.76	1600	—	3000	—	54000	7600	—	—	
9.	దండేలి (దుంగలు)	13.5.76 నుండి 22.5.76	3000	—	11000	—	2900	940	—	—	
10.	జొయిడా	23.5.76 నుండి 25.5.76	6	—	4900	—	—	—	—	—	డి. ఎస్. ఒ. కార్వార్ ఉత్తర కెనరా జిల్లా)
11.	కద్రా	26.5.76	50	—	1200	—	—	—	—	—	
12.	పాట్టికెరె	28.5.76 మరియు 29.5.76	75	—	2400	—	8	—	—	—	

గమనిక :- (1) పై తెలిపిన పరిమాణము సుమారుగా యివ్వబడినది. డివిజినల్ ఫారెస్టు ఆఫీసర్లు జారీచేసిన అమ్మకం నోటిఫికేషన్‌లో పరిమాణములో హెచ్చు తగ్గులుండవచ్చును.

కావలసిన యితర సమాచారమునకు అమ్మకం నోటిఫికేషను, అమ్మకం నిబంధనలు పగలురాలకు పై 12వ కాలంలో సూచించిన డివిజినల్ ఫారెస్టు ఆఫీసర్‌లను దయచేసి సంప్రదించగలరు.

(సం) డి. కె. దేశ్‌ముఖ్,
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, కెనరా సర్కిల్, ధార్వాడ్.

తిరుమల తిరుపతి దేవస్థానములు : తిరుపతి/ఆంధ్రప్రదేశ్

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి కార్యాలయం, టి. టి. డి., తిరుపతి

టెండరు నోటీసు

Roc. No. Adv/10/EE 1/76 & L 22-3-1976

ఈ క్రింద పేర్కొన్న పనులకు తగిన తరగతులలో (8వకాలంలో సూచించిన విధంగా) రిజిస్టరైన సివిల్ కంట్రాక్టర్లనుండి (ప్రసిద్ధ సంస్థల నుండి లంపం కాంట్రాక్టు పద్ధతిలో పీలువేసిన టెండర్లు 5వ కాలంలో సూచించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆయా పనులకు సంబంధించిన) లకు 15.5.76 సా. 3 గంటల వరకు (భా. కా. ప్ర.) తిరుపతి శేష తిరుమలలో గల వారివారి కార్యాలయములలో స్వీకరించబడును. వాటిని అదే రోజు సా. 3-15 గంటలకు ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేదా వారి ప్రతినిధులు తెరవెదరు.

వ.నెం.	పని పేరు	ధరావతు: చెలామణి శేష డిమాండు డ్రాఫ్టు	ధరావతు: అగ్రిమెంటు సమయంలో డి.డి.శేష బ్యాంక్‌గ్యారంటీ రూపంలో	టెండరు డాక్యుమెంట్లు తీసుకునేందుకు చివరి తేదీ మరియు సమయము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	టెండరు పెడ్యూళ్ళ అమ్మే చివరి తేదీ	టెండరు పెడ్యూళ్ళు తెరవబడు తేదీ	టెండరు పెడ్యూళ్ళు ఆమోదించిన తరగతి
1	2	3	4	5	6	7	8
1.	TR.No.160/EEI/ TML/75-76 ఆం. ప్ర. చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకా, తిరుమల పాపవినాశనం, ఆకాశగంగ తీర్థముల సంగమ ప్రాంతంలో రిగువున డాము నిర్మాణము.	1005000	67000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ I టి.టి.డి. తిరుమల	200	24 వర్కింగు నెలలు	1వ తరగతి ప్రసిద్ధ సంస్థలు
2.	TR.No.161/EEI/TML/75-76 ఆం. ప్ర. చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకా తిరుమల పైన ఆధునికమయిన 'క్యూ లైన్లు' నిర్మాణము.	60000	40000	డిట్టో	150	18 నెలలు	డిట్టో
3.	TR.No. 162/EEI/TML/75-76 ఆం. ప్ర. చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, తిరుమలపైన ఆధునిక కేంటీన్ సముదాయము నిర్మాణము.	29100	19400	డిట్టో	100	18 నెలలు	డిట్టో
4.	TR. No. 192/EEII/TPT/75-76 ఆం. ప్ర. చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, తిరుపతిలో ఎడ్మినిస్ట్రేషను భవనము నిర్మాణం	42000	28000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ II టి.టి.టి తిరుపతి	150	18 నెలలు	డిట్టో

(1) టెండరు పెడ్యూళ్ల సరఫరాకు గాను దరఖాస్తులతోబాటు, టెండరు పెడ్యూళ్ల ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. డి. వస్తాయనము, తిరుపతివారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్రా బ్యాంకుల నుండి పొందిన డిమాండు డ్రాఫ్టులు లేదా పే ఆర్డర్లను మరియు రిజిస్ట్రేషను దాఖలాను జతపర్చి సంపర్కలెను. ఇతర విధములైన రసీదులను [illegible] టెండరు పెడ్యూళ్లు బదిలు చెల్లించిన తరువాత ఎట్టి పరిస్థితులో తిరిగి ఇవ్వబడవు.

(2) పై సూచించిన విధంగా టెండరు పెడ్యూళ్ల సరఫరా సమిత్తము దరఖాస్తులు పై తేదీ కాలంలో పేర్కొన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు పంపవలెను. వీటిని 30-4-76 సా. 5 గంటల వరకు మాత్రమే స్వీకరించెదరు. ఈ తేదీకి తరువాత అందిన దరఖాస్తులు పరిశీలించబడవు

(3) వారిక్ దరఖాస్తుదారులకు టెండరు పెడ్యూళ్ల 7-5-1976 నుండి 10-5-1976 వరకు (రెండు రోజులు చెల్సి) ఆఫీసు పనివేళలలో సరఫరా చేయబడును. ఎట్టి పరిస్థితిలో టెండరు పెడ్యూళ్ల పోస్టు ద్వారా సరఫరా చేయబడవు.

(4) పై 3వ కాలంలో సూచించిన దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి.టి. దేవస్థానములు వారి పేరున డిమాండు డ్రాఫ్టు లేక పే ఆర్డరు రూపంలో టెండరుకు జతపరచవలెను. చెక్కులు లేక ఇతర విధములైన రసీదులను ఆమోదించబడవు.

(5) ఈ డిపార్టుమెంటు సరఫరా చేసే పర్మిట్ల ప్రకారంలో టెండర్లను దాఖలు చేయవలెను. టెండరు పెడ్యూళ్ల పైభాగమున 'టెండరు' అని వ్రాసి, టెండరు పేరు, వస్తు పేరు వ్రాసి అందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు దాఖలు చేయవలయును.

(6) అలస్యంగా అందిన మరియు దరఖాస్తు జతపర్చని టెండర్లు పరిశీలించబడవు.

(7) 4వ కాలంలో సూచించిన దరఖాస్తు మొత్తమును అగ్రిమెంటు వ్రాసుకొనే సమయంలో టెండరరు ఇష్టపడినట్లయితే బ్యాంకు డ్రాఫ్టు ద్వారా లేక బ్యాంకు గారంటీ ద్వారాకూడా చెల్లించవచ్చును.

(8) ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించే అధికారము టెండర్లను స్వీకరించు అధికారిచే రిజర్వు చేసుకొనబడినది.

(9) నిర్ణీతతేది (టెండరు స్వీకరించుటలోజాప్యత) అనివార్య కారణములచే ఆఫీసు మూసివేయబడినప్పుడు టెండర్లను, ఆ తరువాతి రోజు పనివేళలలోగా దాఖలు చేయవచ్చును.

(10) ఇటువంటి పనులను లోగడ, పని కార్యాచరణలో విరసాలని ఉండి, రు. 40 లక్షల విలువగల లగ్గిని పనులను చేపట్టి యుండిన రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధ సంస్థలు మాత్రమే టెండరు వెయ్యగలరు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

మనుషులంతా ఒక్కటే	బసంత్, కపూర్, మీరా, శోభన, చిత్రాణి
మహాకవి క్షేత్రయ్య	సంగం, రాజేశ్వర్
ఆరాధన	సుదర్శన్—70, అంకార్
ప్రేమబంధం	శ్రీనివాస, పారడైజ్
పాడిపంటలు	సుదర్శన్—35
ఇద్దరూ ఇద్దరే	వెంకటేశ్
కవిత	బాలాజీ
అనార్కలి	ప్రభాత్
యువ్వనం కాటేసింది	రాజాత్‌మహల్
బొబ్బిలియుద్ధం	అంజలి
పిచ్చిమారాజు	సోబన్
అంతులేని కథ	దీపక్, సెలెక్ట్
లక్ష్యాధికారి	రీగల్
స్వర్గం నరకం	అప్సర
బంగారుతల్లి	సాగర్
ముత్యాలముగ్గు	విజయలక్ష్మి

హిందీ:

జానీఖన్	నవరంగ్, శాంతి, కాస్, సుధా, ప్రశాంత్
మమతా	రాయల్
దరమ్ కరమ్	దిలీప్, మినర్వా
ఆల్‌కేలా	ఆశోక్
కభీకభీ	నిశాంతి, మనోహర్
అప్నే పరాయే	పాలస్
జాలీవోట్	అజంతా
బర్‌సాత్ కి రాత్	కల్పన
సంగం	టివోలి
మోరే	రామకృష్ణ—70
హోటేల్ బాత్	జమ్బుత్
మేరే పర్‌తాజ	ఎత, ఆశా
గీత్ గాత్ చల్	రామకృష్ణ—35
జై మహాలక్ష్మి మా	ప్రకాశ్
విశ్వాస్ ఘాత్	నర్వ
దాగ్	అర్జా
రాంపూర్ కాల్కష్మన్	శ్రీలాలిడీ
కువారా బాప్	జగత్
	రామాలయం

ఇంగ్లీషు

ది టవరింగ్ ఇన్‌ఫెర్నో	స్కై లైన్
వర్ పేట్సు పీక్	నటరాజ
టోరా టోరా టోరా	సంగీత
ది స్టింగ్	ప్లాజా
పారిస్ ఐ లవ్ యూ	లిబర్టీ
"003 టూ ఫ్రీ

ఆంధ్ర చరిత్ర పాఠ్యపత్రిక
త్వరపడండి!

ప్రకాశమైన
బిల్
తయారీలు:
ఇండస్ట్రియల్
రిపెర్కిలాక్రోరేషన్
మద్రాసు-600 041
బెంగళూరు-560 003

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నెం. 1/WP/76 కు సవరణ నెం. 1

రాయనపాడువద్ద నిర్మించే వాగన్ల మరామతుల వర్క్‌షాపు.

వివరము	సుమారు విలువ	ధరావతు
1. సిబ్బంది/నివాస గృహములు ఒకఅంతస్తుని నిర్మాణము (ఎ) టైపు V ఒక యూనిటు (బి) టైపు IV టైపల్, 4 యూనిట్లు (2 బ్లాకులు ఒక్కొక్కటి 2 యూనిట్లు)	రు. 142000	రు. 3550
2. టైప్ ఆఫీసు బిల్డింగును మరియు ఆర్.సి.సి. ఆఫీసుతో సహా నిర్మించుట.	133000	3325
3. సోకింగ్ ప్లాంటు, ఆయిల్ రిక్లమేషన్ రూములకు పెద్ద నిర్మాణము మరియు టెస్ట్ కాటన్ మరియు పెయింట్సు స్టోర్సు నిర్మాణము.	272000	6800

పై పనులకు టెండర్లు స్వీకరించు గడువు తేది 12-4-1976 న ప్రస్తుతం 27-4-76 మ. 3.00 గంటల వరకు పొడిగించబడినది. టెండరు పేపర్లు పోస్టుద్వారా 20-4-76 వరకును, ఖుద్దున 26-4-76 సా. 5 గంటల వరకును ఈ క్రింది సంతకం దారుని ఆఫీసునుండిపొందవచ్చును. ధరావతును 27-4-1976 మ. 2 గంటలలోగా డిపాజిటు చేయవలెను. ఇతర నిబంధనలలో మార్పు లేదు.

(సం) డివిజనల్ ఇంజినీర్,
వాగన్ వర్క్‌షాపు ప్రాజెక్టు, విజయవాడ.

Pub. 10/76-77.

Amarjothi FABRICS

అమర్‌జోతి

చేనేత వస్త్రములకు ప్రసిద్ధి బడిసినది

ఎగ్మూర్, మద్రాసు-600008లో గల

చేనేత వస్త్రప్రదర్శనలోని మా స్టాలుకు విచ్చేయండి.

(18 ఏప్రిల్ 1976 వరకు)

అందమైన, రంగురంగుల బెడ్‌షీట్లు, ఫ్యాన్సీ టవల్సు, దిండు గలీబులు, రు మా ళ్లు యింకా అ నే క రకములు అధునాతన డిజైన్లలో, కంటికింపైన రంగులలో లభించును.

అమర్‌జోతి ఫాబ్రిక్స్
పోస్టు బాక్సు నెం. 22,
క రూ రు,
తమిళనాడు.

డిస్ట్రిబ్యూటర్లు :
అమరజోతి ట్రేడర్స్
99, గోడౌన్ వీధి,
మద్రాసు-600001
ఫోన్ : 28483

లక్షలాదిపేదలజీవనోపాధియైన చేనేతను ప్రోత్సహించండి

వేలం నోటీసు

APS 1837 టెంపో 1968 మోడలు 23.4.1976వ తేది సాయంత్రం 4 గంటలకు మూడే బహిరంగముగా వేలము వేయబడును.

ఇట్లు,
శ్రీనివాస ఫైనాన్స్ కార్పొరేషన్,
పోస్ట్ నెం. 354, వేల్పూరురోడ్డు, ఏలూరు.

వేలం ప్రకటన

ఈ దిగువఅఫిషియంగ లారీలుది 18.4.76 తేది ఆదివారం మధ్యాహ్నం గం. 4 లకు మా ఆఫీసు వద్ద వేలంలో అమ్మబడును. పాటలో పాల్గొనుటకు రు. 1000 డిపాజిట్టు కట్టవలసి ఉన్నది. వేలం షరతులు ఆఫీస్సులో తెలుపబడును.

APV 6774 మోడలు 67 బెంజిలారి
APP 5000 మోడలు 64 బెంజిలారి
APP 4021 మోడలు 62 లేలాండులారి
APP 3295 మోడలు 59 బెంజిలారి
APP 3172 మోడలు 59 బెంజిలారి

ఇట్లు,
భాస్కర్రావు మోటారు ట్రేడింగ్ & ఫైనాన్స్ కార్పొరేషన్, తిలక్‌రోడ్డు, కాకినాడ.
ఫోన్ నెం. 3299, 3499.

1975 సంవత్సరం నెం. 24 సివిల్ కేస్ నోటీసు

ప్రకాశంజిల్లా చీరాల తాలూకా ఇంకొల్లు సబ్ రిజిస్ట్రారు ఇలాకా అదివూడి గ్రామం ఎర్రంవారిపాలెం కాపురస్తుడు పరాయితి ఎర్రం మణిలాలెడ్డి కుమార్డు కోటిరెడ్డి తన తాలూకా స్థిరాస్తిని గురించి చీరాల సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 1974 సం॥ను నెం. 24 గా ఒక విలువామా రిజిస్టరు చేయించుకొని ఉండెనియు మరల అందులోని ఎ. 7.89 సెంట్ల భూమిని గురించి 16.6.74 తేదీన మరొక విలువామా వ్రాసి ఉండెనేనియు సదరు ఎ. 7.89 సెంట్లలో ఇంకొల్లు సబ్ రిజిస్ట్రారు ఇలాకా అదివూడి గ్రామము తాలూకు డి. నెం. 29/2 ఎ. 2.88 సెంట్లన్నూ చీరాల సబ్ రిజిస్ట్రారు ఇలాకా ఉప్పులూరు గ్రామం తాలూకు డి. నెం. 441/500 ఎ. 1.30 సెంట్లు భూమియున్ను తన కుమార్డైన అయిన జిన్నూరి వెంకారెడ్డి భార్య వెంకటరత్నమ్మకున్నూ తన మనుమళ్లు అయిన సదరు వెంకటరత్నమ్మ భర్త కుమారుడు అగు బ్రహ్మానందరెడ్డికి ఇంకొల్లు సబ్‌రిజిస్ట్రారు యిలాకా మాతేలపాడు గ్రామం తాలూకా నెం. 273/1 లో ఎ.1.00 భూమియున్నూ సదరు వెంకటరత్నమ్మ కనిష్ఠ కుమారుడైన రామకోటిరెడ్డికి ఉప్పులూరు గ్రామం తాలూకు బాపిరెడ్డి చేను అనేది నెం 439/3 లో ఎ. 2.71 సెంట్లు భూమియున్నూ తన తదనంతరము స్వాధీనపరచుకొని దానపత్రికయాధి పంపూర్ణ హక్కులతో అనుభవించునట్లు హైదరాబాదు ఉస్మానియా అనువత్రిలో జబ్బుగా ఉండి పై నుటపాలించిన 16.6.1974 తేదీన విల్ నామా వ్రాసి రిజిస్టరు చేయకుండా 3.7.74 తేదీన చనిపోయినవారని చెప్పుచూ ఇంకొల్లు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో 29.10.75 తేదీన సదరు బత్తుల వెంకటరత్నమ్మ సదరు విల్‌నామా రిజిస్టరు నిమిత్తము దాఖలు చేసి ఉన్నారు. సదరు విల్ నామా ఉత్పత్తి విషయమై 1976 సం॥ ఏప్రిల్ నెం 17, పగలు 10.30గంటలకు ఇంకొల్లు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు లోపల విచారణ జరుపబడునుగాని ఆక్షేపించదలచినవారు సదరు తేదీన స్వయముగాగాని లేక అధికారం పొందిన ఏజంటు ద్వారా గాని హాజరయి తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. పాక్షులను స్వయంగా హాజరుపరుచుకోలేని ఎడల వాయిదాకు 10 రోజులు ముందుగా లూ ఆఫీసు ద్వారా సమనులు చేయించుకోవలసినది.

సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు, ఇంకొల్లు 21.2.76 } నాసర్ బేగ్, సబ్‌రిజిస్ట్రారు.

పెద్దవాగు రిజర్వాయర్ నిర్మాణం: మంత్రి ఆనం హామీ

(స్వకీయ విలేఖరి)

సిద్దిపేట, ఏప్రిల్ 11 : గత రెండు సంవత్సరాలుగా సిద్దిపేట తాలూకా అనావృష్టికి గురి అవుతున్నందువల్ల యీ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి యిటీవల యీతాలూకా పర్యటించిన సందర్భంలో మాజీమంత్రి శ్రీ ఏ. మదన్‌మోహన్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ సర్దింగ్‌రావు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు యెల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, ముకుందరెడ్డి ప్రభృతులు కోరారు.

మంత్రి శ్రీ వెంకటరెడ్డి సంగునూర్, భాలా గ్రామాలను సందర్శించి అక్కడికి సమీపంలో వున్న పెద్ద వాగు కాలువను తనిఖీ చేశారు. అక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ మదన్‌మోహన్ మాట్లాడుతూ పెద్ద వాగుపై రిజర్వాయర్ నిర్మించాలని కోరారు.

రెండు సంవత్సరాలుగా అనావృష్టికి గురి అవుతున్న సిద్దిపేట తాలూకాను కరువు ప్రాంతంగా గుర్తించి అన్నిరకాల అప్పులు వసూళ్లను వాయిదా వేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్దవాగు కాలువ విస్తరణ పథకాన్ని ఆయన వివరించారు. పెద్దవాగుపై రిజర్వాయర్ నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తూ స్థానిక ప్రజల తరపున మంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించబడింది.

మంత్రి శ్రీ వెంకటరెడ్డి మాట్లాడుతూ పెద్దవాగుపై రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంటుందని హామీ యిచ్చారు.

తాలూకాలో కరువు పరిస్థితిని గురించి ప్రభుత్వంలో చర్చలు జరిపిన మీదట తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని మంత్రి వాగ్దానం చేశారు.

తరువాత మంత్రి, చిన్నకోడూరు, ఇబ్రహీంపూర్, తిమ్మాపూర్ గ్రామాలను సందర్శించి అక్కడి చెరువులను తనిఖీ చేశారు. వాటి మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయించటాన్ని గురించి వాగ్దానం చేశారు.

ప్రాథమిక పాఠశాలల్లో హరిజన విద్యార్థుల సంఖ్య తగ్గుదల

హైదరాబాదు, ఏప్రిల్ 12: ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక పాఠశాలలకు హాజరయ్యే హరిజన విద్యార్థుల సంఖ్య 1929 కన్నా బాగా తగ్గిందని హరిజన మహాసభల సందర్భంగా జరిగిన ఒక చర్చాగోష్ఠిలో మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బుల్లయ్య అన్నారు.

ఇందుకు ఉదాహరణంగా గుంటూరు జిల్లాలోని తమ స్వగ్రామం పెదపలిని ఉదాహరణగా పేర్కొన్నారు. తాము అక్కడి ప్రాథమిక పాఠశాలలో 3 వ తరగతి చదివినప్పుడు 15 గురు హరిజన విద్యార్థులు ఉండేవారని, ఇప్పుడు ఆ పాఠశాలలో ముగ్గురికి మించి హరిజన విద్యార్థులు లేరని ఆయన అన్నారు. అందులో ఒకడు తమ మేనల్లుడని చెప్పారు. అందుకు కారణం పాఠశాలల ఉపాధ్యాయులైన సవర్ణ హిందువులు తగుశ్రద్ధ వహించక పోవడమేనన్నారు.

ఇక్కడ జరిగిన సదస్సులో విద్యకు సంబంధించిన కార్యబృందం అన్ని హరిజనవాడలలో "ఆశ్రమ వద్దతి పాఠశాలలు" ఏర్పాటుచేసి, షెడ్యూల కులాలవారినే ఉపాధ్యాయులుగా నియమించాలని ప్రభుత్వానికి సిఫార్సుచేసింది. రాజ్యాంగంలో ప్రాథమిక విద్యను నిర్బంధం చేయాలన్న ఆదేశసూత్రాన్ని షెడ్యూలు కులాలవారి విషయంలో గట్టిగా అమలు పరచాలని కూడా సూచించింది

మరో ప్రముఖ మంత్రి కాంగ్రెస్‌లో చేరిక

అహమ్మదాబాద్, ఏప్రిల్ 12: మాజీ జనతా ప్రముఖ మంత్రి శ్రీ కర్సన్‌దాస్ సోనేరీ కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడింది. దీనితో శాసనసభలో కాంగ్రెస్‌బలం 93 కు పెరిగింది. వీరుకాక 8 మంది ఇండిపెండెంట్లు కాంగ్రెసును బలపరుస్తున్నారు. అసలు శాసనసభలో మొత్తం సభ్యుల సంఖ్య 179 మాత్రమే.

తూర్పుబెంగాల్ స్పోర్ట్సు క్లబ్ విజయం

బొంబాయి, ఏప్రిల్ 12 : రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో తూర్పుబెంగాల్ స్పోర్ట్సు క్లబ్ బొంబాయి మహత్‌లాల్ స్పోర్ట్సు క్లబ్‌పై 1—0 గోల్సులో విజయం సాధించింది.

ప్రకటన

పాండురంగ ఫైనాన్సెస్, ధర్మవరం.
బెనిఫిట్ స్కీము 85 వ్రాత ఫలితములు

నంబరు	పేరు	మొత్తం
739	సి. ఎన్. వి. రమణ కంబదూరు.	300-00
240	చింతా పెద్దనోబులేసు ధర్మవరం	300-00

ఇట్లు, పాండురంగ ఫైనాన్సెస్.

పేలు నామా నోటీసు

Will Case No. 1 of 1976

కృష్ణా జిల్లా విజయవాడ తాలూకా పైనేలవరం సబ్ రిజిస్ట్రారు యిలాకా వెంగళేరు గ్రామ కాపురస్తులు శ్రీ పాములపాటి హనుమయ్య కుమార్డు బసవయ్య తన తాలూకు సర్వాయగూడెం, వెంగళేరుగ్రామంలోని ఇండ్లు,భూములనుగురించి విజయవాడ తాలూకానిజయవాడసబ్‌రిజిస్ట్రార్‌వారియిలాకా కొత్తూరుగ్రామంలోని భూములను గురించి 12.12.75వ తేదీన తన తదనంతరం పైన వివరించిన అన్నులు (1) తాతినేని కృష్ణకుమారి, (2) తాతినేని జయశ్రీ, (3) చెరుకూరి రమాదేవి, (4) తాతినేని వెంకటసుబ్బయ్య, (5) వెంగళేరులో చేంచేసి ఉన్న శ్రీరాముల వారికి, (6) వెంగళేరు గ్రామంలోని గురుకుల ఆశ్రమంకు మరియు (7) రామిశెట్టి కృష్ణకుమారి, చెరుకుపల్లి వెంకటేశ్వరరావులకు చెందు నటుల నిర్దిష్టంగా ఒక పేలునామాను వ్రాసి రిజిస్టరు చేయకుండా డి. 16.12.75వ తేదీన చనిపోయినని చెప్పుచూ పెనమలూరు గ్రామ కాపురస్తుడు శ్రీ తాతినేని కోటయ్య గారి కుమార్డు వెంకటసుబ్బయ్యది 6-4-76వ సదరు పేలునామాను రిజిస్టరు నిమిత్తము విజయవాడ సబ్ రిజిస్ట్రారువారి ఆఫీసులో దాఖలు చేసినారు.

సదరు పేలునామా ఉత్పత్తి విషయమై డి. 12-5-76వ తేదీన విజయవాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ఉదయం 11 గంటలకు విచారణ జరుపబడును. ఆక్షేపణలు తెలుపగోరువారు సదరు తేదీని (ఖుద్దునగాని) అధికారము పొందిన వకీలు ద్వారా గాని హాజరయి తెలుపుకొనవచ్చును. సాక్షులకు సమనులు చేయించగోరువారు వాయిదా తేదీ నాటికి పది రోజులు ముందుగా లూ ఆఫీసుకు హాజరయి సమనులు చేయించుకొనవచ్చును.

విజయవాడ, తి. 6.4.76 } కె. మల్లిఖార్జునలింగం, సబ్‌రిజిస్ట్రారు, విజయవాడ

మెడికల్

మోడరన్ మెడికల్ గైడ్

అల్లోపతి తెలుగు వైద్య గ్రంథము వెల: 20/- ఎం. ఒ. చేసినవారికి రిజిష్టర్డు పోస్టులో పంపబడును.

The Sanford Clinical Laboratory
Vijayawada-1 (A. P.)

భారత ప్రభుత్వము

తంతి-తపాలా శాఖ

హిందూపూర్ 515201 వద్ద కొయ్యా స్టోరియల్ స్టాప్ క్వార్టర్సును (2 టైపు III, 2 టైపు II మరియు 1. టైపు IV) వెలువలి మరియు లోపలి సర్వీసులలోను, ప్రహరీగోడ, మరియు సెప్టిక్ టాంక్‌లో సహా నిర్మించుటకై సీలువేసిన పర్సంటేజి రేటు టెండర్లు, తేదీ 20—4—1976 మ. 3 గం.ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్(సి.&టి)హౌస్.నెం: 3—4—847, బర్కత్‌పురా, హైదరాబాద్ — 500027 (ఏపి) వారిచే కొరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 89,291, ధరావత్తు రు.2232 ఒరిజినల్, ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు సర్టిఫికేటును మరియు పట్టీలో నున్నట్లు నిదర్శనమును దాఖలుపర్చి టెండరు ఫారములను రు. 20.80 వంతున చెల్లించి తేదీ 19—4—76 మ. 3 గం.ల వరకు పొందవచ్చును. ఇతర వివరములకు తేదీ 14.4.76 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp710(29)/76

జ్యోతిషము

12 నెలల జాతకము ముఖ్యమైన 3 ప్రశ్నలకు సమాధానములు, మావంశపారంపర్యగావున్న కేరళ జ్యోతిశ్శాస్త్రరీత్యా, విద్య, వుద్యోగము, వ్యాపారము, వ్యవసాయములు స్త్రీసుఖము,లాటరీ వగైరా వివరములు రు. 3.50 వి. పి. పోస్టేజి అదనం. పండుపేర, సుమారు వయసు కార్డు వ్రాసే టైం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. ఎం. షరీఫ్, జ్యోతిష్య పండితులు పొత్తూరువారితోట, గుంటూరు—1. (వి.పి)

వేలము ప్రకటన

శ్రీ భాగ్యలక్ష్మి & కంపెనీ. నెం. 138, పార్లవీధి. పాన్‌బ్రోకర్, తిరుపతి. లైసెన్స్ నెం. 57 CGR/74. విరిపద్దనున్న వాయిదా పోయిన కుదువ నగలను తిరుపతి, పార్లవీధి, నెం. 9—3—138 వద్ద 29—4—76 తేదీన మధ్యాహ్నం 2 గంటలనుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటకల శ్రీరాములు శెట్టి,
ప్రభుత్వము అనుమతించిన యేలందారు,
నెం.12—6—144,బజారువీధి, చిత్తూరు.

వేలము ప్రకటన

ముత్తు & కం. పాన్‌బ్రోకర్ నెం. 67, బజారువీధి, తిరుపతి. లైసెన్స్ నెం. 57. CGR/74. వీరి వద్ద నున్న వాయిదా పోయిన కుదువ నగలను తిరుపతి, బజారువీధి, నెం. 67 వద్ద 29—4—76 తేదీన ఉదయం 10 గంటల నుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటకల శ్రీరాములు శెట్టి,
ప్రభుత్వము అనుమతించిన యేలందారు,
నెం.12—6—144,బజారువీధి,చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు విభాగము
నాగార్జునసాగరు ప్రాజెక్టు -జవహర్ కాలువ
నాగార్జునసాగరు కెనాలు సర్కిల్ — నినుకొండ

టెండరునోటీసు నెం.1/75—76

సదరు టెండరు నోటీసు నెం.1/75—76 పనుల వివరముల పట్టికలో ప్రకటించబడిన కాంట్రాక్టు కాలపరిమితిని ఈక్రింది విధముగా సవరించడమైనది.

పనుల వివరముల పట్టికలో పనుల యొక్క వ. నెం.	గతములో ప్రచురించిన కాంట్రాక్టు కాలపరిమితి	ప్రస్తుతం విధించిన కాల పరిమితి
1	12 నెలలు	9 నెలలు
2	9 నెలలు	6 నెలలు
3	18 నెలలు	12 నెలలు
4	9 నెలలు	6 నెలలు
5	15 నెలలు	9 నెలలు
6	9 నెలలు	6 నెలలు
7	9 నెలలు	6 నెలలు
8	9 నెలలు	6 నెలలు

(సం) కె. ఎల్..శాస్త్రి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఎన్. ఎస్. కెనాల్స్ సర్కిలు,
వినుకొండ. తేది: 1—4—76

ఉచితం! సదవకాశం! త్వరపడండి!

ఈరోజు (12-4-76)
రెండు ఆర్లెమ్ బీరు కొన్నవారికి
ఒక ఆర్లెమ్ బీరు ఉచితం
BAMBINO RESTAURANT & BAR
(మినిబార్ — ఏలూరు రోడ్ - విజయవాడ-2)
ఈనాటినుంచి ప్రతిరోజూ
ప్రసన్న & దొరైస్వామి గార్లచే మ్యూజికల్ నైట్ జరుగును
Delicious Indian Chinese Continental Dishes & Prompt Service

విడుదల
I6
బూఅభిమానాలను, బీరుంతరంగాల ఆస్థులను పాలూరోడాలకి వస్తున్నాము!
దానవభక్తరాయబుర్రకథ సమర్పయ శ్రీ రాజలక్ష్మీ చిత్రం
ఆజ్ఞకోసం
జ్ఞానం: పోలీరాజు-జన్మశ్రీరాజ దర్శకత్వం: గిడుగు మూర్తి నిర్మాత
ఆంధ్ర జగపతి

ఆయిల్ ఇంజన్లకు
బుషింగులు, బేరింగులు మరియు ట్రబ్జ్ వాషర్లు
BIMETALLIC
పెట్టర్/కిర్లోస్కర్, కూపర్, లిస్టర్ ఇంజన్లు వగైరాకు అనువైనది.
ఉత్పత్తిదారులు:
బైమెటాలిక్ బుషింగ్స్ అండ్ బేరింగ్స్
మద్రాసు-600032 ఫోన్: 432434
ఇండస్ట్రియల్ బేరింగ్సుకు ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
రేవతీ సేల్స్ కార్పొరేషన్
(H. O. 15, రిచీ వీధి, మద్రాసు-600002)
ఫోన్ : 87303

ఏ దృష్టితో చూసినా చక్కని బల్బ్
ఫిలిప్స్ బల్బ్
మేం ఎంతో కృషి చేసి మా వాడుకదారుల ఆదరాభిమానాలను అందుకొన్నాం. వారికి మాపై కల్గిన ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అంటే మాటలా! అందుకనే నాణ్యత విషయంలో ఎంతో అచ్చితమైన అదుపులతో తగు జాగ్రత్తలు తీసుకొంటాం. ప్రతి ల్యాంపు తయారయేసరికి దాని అచ్చితమైన నాణ్యత కోసం 47 పరీక్షలను నెగ్గి వుంటుంది. అంతేకాకుండా, ఇది ఉత్కృష్టమైన అంతర్జాతీయ ప్రమాణాలకు సరితూగేలా తయారవుతుంది. మీకు మాపై వున్న ఆ విశ్వాసంతో మేమైనవే మీకు అందజేయడానికి మేం కట్టుబడిపోయాం.
ఫిలిప్స్-ల్యాంపులు మరియు కాంతిరంగాలలో ముందంజ వేసిన వార్తు.
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
ఫిలిప్స్
PHL 9365

తిరుమల తిరుపతి దేవస్థానములు - టెండరు నోటీసు

Roc. No. Adv/17/EE1/76 Dated 22-3-1976

(1) ఈ క్రింద తెలియపరచిన పనులకు రిజిస్ట్రేషన్ కంట్రాక్టర్ల నుండి (1వ తరగతి, అపై తరగతులు) సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. డి., తిరుపతివారు కోరుతున్నారు. టెండర్లను సీలువేసిన కవర్లలో ఆయా పనులకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, టి. టి. దేవస్థానము, తిరుపతివారికు 6-5-1976 న 3 గంటలలోగా అందునట్లు పంపవలెను. వాటిని అదే రోజు మ. 3-15 గంటలకు తెరవబడును.

(2) టెండరు డాకుమెంట్లను ఆయా పనులకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, టి. టి. డి., తిరుపతివారి నుండి, ప్రతి పనికి ఎదురుగా తెలిపిన ఖరీదు చెల్లించిన చలానను దాఖలుచేసి పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు ఖరీదును I-B7 అడ్ టి.టి.డి. లకవుంట్సు ఖాతాలో టి.టి.డి. ట్రెజరీలో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్రా బ్యాంక్ బ్రిమిటెడ్‌లో జమచేయవలెను.

(3) టెండరు డాకుమెంట్లు 30-4-1976నుండి 3-5-1976వరకు (రెండు రోజులు చేరి) ఆఫీసుపనివేళలలో లభించును.

(4) టెండరు డాకుమెంట్లు టెండర్ల బాధ్యతపై పోస్ట్‌ద్వారా పంపబడును. అని చేరుటలో ఆలస్యానికిగాని లేక ఇతర నష్టములకుగాని ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

(6) ఈ డిపార్టుమెంటువారు ఎవరు చేసిన నిర్ణీత ఫారములోనే టెండర్లను దాఖలు చేయవలెను. టెండరు కవరుపైన 'టెండరు' అని వ్రాసి ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు దాఖలుచేయవలెను. టెండరు కవరుపైన టెండరలు పేరు, పని పేరు స్పష్టముగా పేర్కొనవలయును.

క.నెం.	పని పేరు	టెండరు డాకుమెంట్లు పొందవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు	పని విలువ	ధరావతు	అగ్రిమెంటు ఫారం.	పని పూర్తికి గడువు	టెండరు డాకుమెంట్ ఖరీదు	టెండర్లు పంపవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు
			రు.	రు.			రు.	
1.TR No. 158/EEI/75-76	కాకినాడలో కళ్యాణ మండపం నిర్మాణము.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ I	600000	15000	ఎల్.ఎస్	12 నెలలు	100	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ I తిరుమల.
2.T.R No.159/EEI/75-76	నెల్లూరు వద్ద కళ్యాణ మండపం నిర్మాణము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ I తిరుమల	600000	15000	ఎల్.ఎస్	12 నెలలు	100	డిటో
3.T.R No.191/EE II/75-76	ఖమ్మం వద్ద కళ్యాణ మండపం నిర్మాణము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ II	600000	15000	ఎల్.ఎస్	12 నెలలు	100	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ II తిరుపతి.

(సం) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

గూడూరు మునిసిపాలిటి — టెండరు నోటీసు

1976-77 సంవత్సరమునకు ఈ దిగువ కవరపరచిన సామగ్రిని సప్లయి చేయుటకు గాను సీలు చేసిన టెండర్లు 26-4-76 తేదీ సాయంత్రం 4-00 గంటలకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు అక్కడ హాజరు అయిన టెండరుదార్ల ఎదుట్లో తెరువబడును.

తేది 24-4-76 సాయంత్రం 5.00 గంటలలోపుగా ఈ దిగువ నిర్ణయించిన షెడ్యూలు ఖరీదు మరియు టెండరు ధరావత్తు సొమ్ము నగదు రూపములో మునిసిపల్ ఖజానాలో చెల్లించి టెండరు షెడ్యూలును పొంది చలానాను టెండరుతో జతపరచవలయును.

టెండరు షెడ్యూలు ఖరీదుకు గాను టెండరు ధరావతునకు గాను చెక్కులు, మనియార్డర్లు, డిమాండు డ్రాఫ్టులు ఆమోదించబడవు. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలలో మునిసిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	టెండరు వివరము	టెండరు డిపాజిట్టు	టెండరు షెడ్యూలుఖరీదు
		రు.	రు.
1.	పశువుల మేత సామగ్రి	800	5-05
2.	పబ్లిక్ హెల్త్, కన్సర్వెన్సీ సామానులు	350	5-05
3.	కొబ్బరినూనె, బారు సోపులు	500	5-05
4.	4 నెట్టుడు బండ్లు మరియు నైట్‌సాయిల్ డ్రమ్ములు	400	5-05
5.	ప్రింటింగు మరియు బైండింగ్ పనులు	150	5-05

(సం) జె. బూసన్న,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు, గూడూరు మునిసిపాలిటి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor S. Radha Krishna. Phones: 36992, 35867.